www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

సంపుటి - 4 సంచిక -95 సోమవారం 20 జులై 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# బిల్లులు పాసయ్యేనా?



## నేటి నుంచి వర్షాకాల సమావేశాలు

## - పార్లమెంట్ ముందుకు కీలక బిల్లులు

- రసవత్తరంగా సాగనున్న సమావేశాలు
- -కేంద్రాన్ని నిలదీసేలా ప్రతిపక్షాల వ్యూహం
- -నీట్, అయోధ్య అంశాలపై పోరుకు సిద్ధం
- దీటుగా ఎదుర్కొనేందుకు అధికారపక్షం రెడీ
- అఖిలపక్ష భేటీలో రగడ.. విపక్షాల వాకౌట్

**న్యూ ఢిల్లీ, జూలై 19(ప్రజావినికిడి):**
నేటి నుంచిపార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభంకానున్నాయి. సోమవారం నుంచి ఆగస్టు 13 వరకుజరగనున్న ఈ సమావేశాలు దేశ చరిత్రలోకీలకంగా మారనున్నాయి. ముఖ్యంగా కేంద్రండీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ లాంటి కీలకబిల్లులను తీసురాబోతున్నట్లుగా మెజారిటీరాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. గతసమావేశాల్లో ఆమోదించు కోలేకపోయిన మోదీసర్కార్ ఈ సెషన్లో వాటిని ఆమోదించుకోవాలనేగట్టి పట్టుదలతో ముందుకు వెళ్తున్నాయి. ఇప్పటికేపార్టీల్లో చీలికలు, ప్రాంతీయ పార్టీల నుంచిఎన్డీఏకు లభిస్తున్న మద్దతుతో మెజార్టీ మార్క్ఉన్నట్లుగా అంచనాతో ఉన్నారు. దీంతో ఈసమావేశాలు రసవత్తరంగాసాగనున్నాయి.



మిగతా 2లో.

# పీవీ సింధు చారిత్రక విజయం

## జపాన్ ఓపెన్ టైటిల్ వశం

## ఫైనల్లో యమగూచిపై ఘన విజయం




**టోక్యో (జపాన్) జూలై 19(ప్రజావినికిడి):**
భారత అగ్రశ్రేణి షట్లర్, తెలుగు తేజం పి.వి సింధు చరిత్ర సృష్టించింది. జపాన్ ఓపెన్ సూపర్ 750 టైటిల్ సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా నిలిచింది. ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో మూడుసార్లు ప్రపంచ చాంపియన్ అకానె యమగూచి (జపాన్)పై 21-17, 21-17తో పి.వి సింధు వరుస గేముల్లో గెలుపొందింది. 50 నిమిషాల టైటిల్ పోరు థ్రిల్లర్‌లో అన్‌సీడెడ్ సింధు అద్భుత విజయం సాధించింది. 2024 సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ (సూపర్ 300) తర్వాత సింధుకు ఇదే తొలి టైటిల్ కాగా.. 2022 సింగపూర్ ఓపెన్ (సూపర్ 500) తెలుగు తేజానికి ఇదే తొలి మేజర్ టైటిల్. 31 ఏండ్ల వయసులో జపాన్ ఓపెన్ విజేతగా నిలిచిన సింధు.. ఈ ఘనత సాధించిన తొలి భారత

మిగతా 2లో.

## జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక వేధింపుల కలకలం.. ట్రైనీ ఐపీఎస్ పై కేసు

- హైదరాబాద్‌లోని జాతీయ పోలీస్ అకాడమీలో దారుణ ఘటన
- మహిళా ఐపీఎస్ ట్రైనీపై లైంగిక వేధింపులకు పాల్పడిన సహోద్యోగి
- ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిపై కేసు నమోదు చేసిన పోలీసులు
- కత్తితో బెదిరించి, అభ్యంతరకర వీడియోలు తీశాడని బాధితురాలి ఫిర్యాదు
- బాధితురాలి భర్తకే ఆ వీడియోలను పంపినట్లు ఆరోపణలు




**హైదరాబాద్‌జూలై 19(ప్రజావినికిడి):**
దేశంలోనే అత్యున్నత పోలీస్ శిక్షణా కేంద్రమైన హైదరాబాద్ లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ లో ఒక దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. తోటి మహిళా ట్రైనీ ఐపీఎస్ పై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడన్న తీవ్ర ఆరోపణలపై ఉదయ్ కృష్ణారెడ్డి అనే ట్రైనీ ఐపీఎస్‌పై కేసు నమోదైంది. ఈ ఘటన పోలీస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.

మిగతా 2లో.

# లిస్టు రెడీ..

## ఆ ఎమ్మెల్యేలు సర్దుకోవాల్సిందే..

## డిసైడ్ అయిన చంద్రబాబు

**అమరావతిజూలై 19(ప్రజావినికిడి):**
కట్టుతప్పిన ఎమ్మెల్యేల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించారు. రెండేళ్లుగా ఎమ్మెల్యేల పనితీరుపై దిశానిర్దేశం చేస్తున్నా కొందరు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, ఇకపై అటువంటి వారిని ఎంత మాత్రం ఉపేక్షించే పరిస్థితి లేదని సీఎం స్పష్టం చేస్తున్నారు. పార్టీ ముఖ్యనేతలతో ఈ విషయమై తన అంతరంగాన్ని సీఎం బయటపెట్టడంతో టీడీపీ వర్గాల్లో హాట్ టాపిక్ అవుతోంది. కొందరు ఎమ్మెల్యేలు ఎన్నిసార్లు చెప్పినా పనితీరు మార్చుకోవడం లేదని, దాంతో వారిని వదిలించుకోవడమే మేలు అన్న నిర్ణయానికి చంద్రబాబు వచ్చారని



మిగతా 2లో.

## జమ్మూ కశ్మీర్‌లో జల ప్రళయం.. 12 మంది మృతి

- భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, విరిగిపడిన కొండచరియలు
- పూంచ్, రాజౌరీ జిల్లాల్లో తీవ్ర ఆస్తి నష్టం
- నిరసన రద్దు చేసుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న సీఎం
- ఇంకా పలువురి ఆచూకీ గల్లంతు, కొనసాగుతున్న సహాయక చర్యలు



2లో.

# ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర

- రామాయపట్నం పోర్టుపై టీడీపీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్న జగన్
- రూ.4929 కోట్ల ప్రాజెక్టును రూ.1500 కోట్లకే అమ్ముతున్నారని విమర్శ
- టీడీపీ పెద్దల జేబులు నింపడానికే ఈ స్కామ్ అంటూ ఘాటు వ్యాఖ్యలు
- ఇదేం అర్థశాస్త్రం అంటూ చంద్రబాబును సూటిగా ప్రశ్నించిన జగన్

**అమరావతి జూలై 19(ప్రజావినికిడి):**
రామాయపట్నం పోర్టు విషయంలో ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత కీలకమైన రామాయపట్నం పోర్టును టీడీపీ పెద్దల జేబులు నింపేందుకు ఓ భారీ స్కామ్‌గా మార్చారని, రాష్ట్ర ఖజానాకు వేల కోట్ల



మిగతా 2లో.



2లో.

# తమ్మినేని భూ కబ్జా

- 2023లో కుమారుడి పేరిట రిజిస్ట్రేషన్
- సీతారాం, భార్య, కుమారుడిపై కేసు
- యజమాని ఉన్నా ఫేక్ డెత్ సర్టిఫికెట్
- తప్పుడు వారసత్వ పత్రాల సృష్టి
- బాధితుడి ఫిర్యాదుతో 13 మందిపై కేసు
- సహకరించిన సబ్ రిజిస్ట్రార్‌పైనా నమోదు

# సర్ పై దృష్టి

- పది రోజులు నియోజకవర్గాల్లో పర్యటించాలి
- ఈ నెల 30న పూర్తి స్థాయిలో మళ్లీ సమీక్ష నిర్వహిస్తాం
- : సర్ పై జూమ్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్‌జూలై 19(ప్రజావినికిడి):**
సర్ గడువును ఆగస్టు 3 వరకు పొడిగించిన నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు పది రోజులు నియోజకవర్గాల్లో పర్యటించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. పొడిగింపును ఒక అవకాశంగా తీసుకోవాలని సూచించారు. సర్ పై ప్రతి ఒక్కరు సీరియస్ గా దృష్టి సారించాలన్నారు. హైదరాబాద్ చుట్టూ తిరుగుతూ గాంధీభవన్ కు వస్తామంటే కుదరదని తేల్చి చెప్పారు. అన్ని విషయాలపై ఈ నెల 30న పూర్తి స్థాయిలో మళ్లీ సమీక్ష నిర్వహించి, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నివేదికలు స్వీకరిస్తామని



మిగతా 2లో.

# పీవీ సింధు చారిత్రక విజయం

**మొదటిపేజీ తరువాయి**

షట్లర్‌గా రికార్డు నెలకొల్పింది. మిక్సడ్ డబుల్స్‌లో టాప్ సీడ్ చైనా జోడీ ఫెంగ్, పింగ్‌లు విజేతలుగా నిలువగా.. పురుషుల సింగిల్స్‌లో క్రిస్టో పాపొవ్ (ఫ్రాన్స్) టైటిల్ సాధించాడు. మహిళల డబుల్స్‌లో కిమ్, కాంగ్ (దక్షిణ కొరియా), పురుషుల డబుల్స్‌లో ఫజర్, ఫిక్రి (ఇండోనేషియా) చాంపియన్లుగా అవతరించారు.నువ్వా..నేనా

మహిళల సింగిల్స్ ఫైనల్ హోరాహోరీగా సాగింది. లోకల్ స్టార్ యమగూచి ఈ ఏడాది సింధుపై ఆడిన రెండు మ్యాచుల్లోనూ గెలుపొందింది. సింధు వరుసగా క్వార్టర్స్, సెమీఫైనల్లో ప్రత్యర్థుల వాకోవర్ ఇవ్వటంతో చెమటపట్టకుండా ఫైనల్‌కు చేరుకుంది. రెండు సార్లు ఒలింపిక్ పతక విజేత సింధు.. టైటిల్ పోరులో సత్తా చాటింది. తొలి గేమ్‌లో 3-0తో మందంజ వేసింది. యమగూచి పుంజుకుని 5-5తో స్కోరు సమం చేసినా సింధు 9-6తో మెరిసింది. విరామ సమయానికి 9-11తో సింధు వెనుకంజ వేసింది. కానీ విరామం తర్వాత సింధు రెచ్చిపోయింది. వరుస పాయింట్లు సాధించింది. 12-12తో స్కోరు సమం చేయటంతో పాటు 16-12, 17-15తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. 38 షాట్ల సుదీర్ఘ ర్యాలీలో పైచేయి సాధించిన యమగూచి 17-17తో సమవుజ్జీగా నిలిచింది. కానీ, ఇక్కడ కచ్చితమైన స్మాష్‌లు, క్రాస్ కోర్టు డ్రాప్స్‌తో సింధు వరుసగా నాలుగు పాయింట్లు ఖాతాలో వేసుకుంది. తొలి గేమ్‌ను 21-17తో సొంతం చేసుకుంది. కీలక రెండో గేమ్‌లోనూ సింధు జోరు తగ్గలేదు. యమగూచిపై ఎదురుదాడి చేస్తూ పాయింట్లు సాధించింది. 8-3, 14-7తో ముందంజలోకి దూసుకెళ్లింది. యమగూచి 17-19తో రేసులోకి వచ్చే ప్రయత్నం చేసినా.. సింధు 21-17తో రెండో గేమ్‌తో పాటు జపాన్ ఓపెన్ టైటిల్‌ను ఎగరేసుకుపోయింది.

# జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక వేధింపుల కలకలం..

**మొదటిపేజీ తరువాయి**

వివరాల్లోకి వెళితే, అకాడమీలో శిక్షణ పొందుతున్న ఒక ఐపీఎస్ ప్రొబేషనర్, తన సహోద్యోగి అయిన ఉదయ్ కృష్ణారెడ్డి తనను కొంతకాలంగా వేధిస్తున్నాడని అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడు తనకు అసభ్యకరమైన మెసేజ్‌లు పంపడంతో పాటు, మానసికంగా వేధిస్తూ, దుర్భాషలాడుతున్నాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈ క్రమంలో జూలై 9న నిందితుడు తనను బలవంతంగా ఒక గదిలోకి లాక్కెళ్లాడని, జుట్టు పట్టుకుని మెడపై కత్తి పెట్టి బెదిరించాడని బాధితురాలు ఆరోపించారు. అంతేకాకుండా, ఆమె ప్రైవేట్ వీడియోలను బలవంతంగా చిత్రీకరించి, ఆమె మొబైల్ ఫోన్ లాక్కుని, ఆ వీడియోలను ఆమె భర్త వాట్సాప్‌కు పంపాడని ఫిర్యాదులో వివరించారు.బాధితురాలి ఫిర్యాదు స్వీకరించిన అత్తాపూర్ పోలీసులు, నిందితుడు ఉదయ్ కృష్ణారెడ్డిపై భారతీయ న్యాయ సంహిత (BNS)లోని సెక్షన్లు 74, 75, 77, 315(2)తో పాటు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని సెక్షన్ 66(C) కింద కేసు నమోదు చేశారు.

# తమ్మినేని భూ కబ్జా

**శ్రీకాకుళం, జూలై 19(ప్రజావినికిడి):**

గత వైసీపీ పాలనలో ఆ పార్టీ నేతలు చేసిన అక్రమాలు బయటపడుతూనే ఉన్నాయి. స్పీకర్‌గా పనిచేసిన వైసీపీ నేత తమ్మినేని సీతారాం, ఆయన కుటుంబ సభ్యులు 4 కోట్ల రూపాయల విలువ చేసే భూమిని కబ్జా చేశారు. భూ యజమాని బతికుండగానే చనిపోయినట్టుగా మరణ ధ్రువీకరణ పత్రాలు సృష్టించారు. నకిలీ వారసులను చూపి తప్పుడు పత్రాలతో తమ్మినేని కుమారుడి పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ వ్యవహారంలో సబ్ రిజిస్ట్రార్ వంత పాడారు. ఇదంతా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 2023లో ఆయన స్పీకర్‌గా ఉన్నప్పుడే జరిగింది. ఇటీవల బాధితుడి ఫిర్యాదుతో కబ్జా బాగోతం వెలుగులోకి వచ్చింది. శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్‌లో తమ్మినేని సీతారాం (ఏ6)తో పాటు ఆయన భార్య తమ్మినేని వాణి (ఏ7), కుమారుడు తమ్మినేని వెంకట శ్రీరామ చిరంజీవి నాగ్ (ఏ5)పై కేసు నమోదు చేశారు. ఆదివారం శ్రీకాకుళం జిల్లా పోలీస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎస్పీ మహేశ్వరరెడ్డి వివరాలు వెల్లడించారు. ఈ కేసులో మొత్తం 13 మంది ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 8 మందిని అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరిచారు. నిందితుల నుంచి నకిలీ రబ్బరు స్టాంపులు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. తమ్మినేని కుటుంబ సభ్యులతో పాటు మరో ఇద్దరు పరారీలో ఉన్నట్టు ఎస్పీ వెల్లడించారు. తమ్మినేని సీతారాం, తమ్మినేని వాణి, తమ్మినేని వెంకట శ్రీరామ చిరంజీవి నాగ్ (నాని), ఏ13 బొడ్డేపల్లి అరుణ (ప్రస్తుత హిరమండలం సబ్ రిజిస్ట్రార్), ఏ4 త్రినాథ్ కోసం గాలిస్తున్నామని, త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు.

ఎస్పీ తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. శ్రీకాకుళం రూరల్ పరిధిలోని చాపురం గ్రామ పంచాయతీ బలగ పరిధిలో సర్వే నంబర్ 35/13లో ఉన్న 84, 85, 86 ప్లాట్లను (900 గజాల స్థలం) అంధవరపు గోవిందరాజులు అనే వ్యక్తి నుంచి కట్టా కనకలింగేశ్వరరావు అనే వ్యక్తి 1988, 1992లో రెండు దఫాలుగా కొనుగోలు చేశారు. లింగేశ్వరరావు కుటుంబం ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌లో స్థిరపడింది. ఆ స్థలం చాలా కాలంగా ఖాళీగా ఉంటోంది. ప్రస్తుతం ఆ స్థలం విలువ రూ.3-4 కోట్లు ఉంటుంది. ఆ ఖాళీ స్థలంపై నిందితుల కన్ను పడింది. కనక లింగేశ్వరరావుకు భూమిని విక్రయించిన అంధవరపు గోవిందరాజుల లింక్ డాక్యుమెంట్‌లను పైకి తీశారు. గోవిందరాజులు బతికి ఉండగానే.. ఆయన చనిపోయినట్లు తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించారు. వాస్తవానికి గోవిందరాజులుకు ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె ఉన్నారు. అయితే ఒడిశాలోని జయపుర్ ప్రాంతానికి చెందిన అడబాల రజనిని తెరపైకి తెచ్చారు. 'ఎ.రజని'గా రికార్డుల్లో చూపించి గోవిందరాజులకు ఏకైక వారసురాలుగా రెవెన్యూ అధికారుల నుంచి వారసత్వ ధ్రువీకరణ (ఫ్యామిలీ మెంబర్) పత్రాన్ని తయారు చేయించారు. వీటితో తప్పుడు రిజిస్ట్రేషన్ పత్రాలను రూపొందించారు. ఆమదాలవలస సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో తమ్మినేని సీతారాం కుమారుడు తమ్మినేని చిరంజీవి నాగ్‌కు విక్రయించినట్లు రిజిస్ట్రేషన్ చేయించారు. తమ్మినేని సీతారాంకు చెందిన ఆమదాలవలసలోని ప్రైవేటు కళాశాలలో పనిచేస్తున్న నలుగురు లెక్చరర్లను ఇందుకు సాక్షులుగా సంతకం చేయించారు. ఇదంతా 2023లో జరిగింది. ఇటీవల ఆ స్థలానికి ప్రహరీ నిర్మించేందుకు యత్నించగా.. అసలు యజమాని కనకలింగేశ్వరరావు కుమారుడు కట్టా జైకిశోర్ పోలీసులను ఆశ్రయించారు. తమ వద్ద ఉన్న ఒరిజనల్ పత్రాలను పోలీసులకు సమర్పించారు. దీంతో పోలీసులు విచారణ చేపట్టి అసలు గుట్టు రట్టు చేశారు.

# లిస్టు రెడీ..

**మొదటిపేజీ తరువాయి**

సీనియర్లు చెబుతున్నారు. కొత్తగా ఎన్నికైన వారితోపాటు కొందరు సీనియర్ల పనితీరు నిరాశజనకంగా ఉందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఆయా ఎమ్మెల్యేలకు చెప్పినా వారు మారడం లేదన్నట్లు అధినేత భావిస్తున్నారు. వాళ్లతో పాటే అందరినీ ముంచేస్తారని ఆందోళన చెందుతున్న చంద్రబాబు 2029 ఎన్నికలకు 1999 ఫార్ములా తీసుకువస్తానని తాజాగా జరిగిన ఎంపీల సమావేశంలో స్పష్టం చేసినట్లు ప్రచారం జరుగుతోంది. పార్లమెంటరీ పార్టీ సమావేశం సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరుపై చర్చ జరిగిందని, కొందరు ఎమ్మెల్యేలు తమ మాట వినడం లేదని సీనియర్ ఎంపీలు చెప్పగా సీఎం ఘాటుగా స్పందించినట్లు చెబుతున్నారు. ాూశ్రీంశీ =ఝుఎ - భార్యల చేతిలో 554 మంది భర్తలు ఖతం.. కలియుగంలో ఇదో దారుణం ాూఎజవతీఅంవవవత్ పార్టీకి మంచి జరిగేలా అందరూ నడుచుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి మొహమాటలకు తావు లేదని చంద్రబాబు వ్యాఖ్యానించినట్లు చెబుతున్నారు. పార్టీకి నష్టం చేస్తున్న వారికి ఇప్పటికే పలుమార్లు హెచ్చరించామని, ఇకపై అటువంటి మాటలు ఉండవని సీఎం తేల్చిచెప్పారని అంటున్నారు. దీంతో పార్టీలో వివాదాలు, విమర్శలు ఎదుర్కొంటున్న పలువురు ఎమ్మెల్యేలకు కౌంట్ డౌన్ మొదలైనట్లేనని వ్యాఖ్యానిస్తున్నారు. ఇకపై వారికి ఎటువంటి అవకాశం ఇవ్వమని చెప్పడం ద్వారా పార్టీలో ప్రభుత్వంలో ఆయా ఎమ్మెల్యేల ప్రాధాన్యం తగ్గించడమే కాకుండా వారిస్థానంలో ప్రత్యామ్నాయ నేతలను ప్రోత్సహించే పరిస్థితి ఉందని చెబుతున్నారు.

# జమ్మూ కశ్మీర్‌లో జల ప్రళయం..

**పూంచ్, జూలై 19(ప్రజావినికిడి):**

జమ్మూ కశ్మీర్‌లోని సరిహద్దు జిల్లాలు పూంచ్, రాజౌరీలలో ఆదివారం కురిసిన కుండపోత వర్షాలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో మొత్తం 12 మంది మరణించారు. ఇంకా పలువురి ఆచూకీ తెలియరాలేదు. ఈ ప్రకృతి విపత్తు కారణంగా వందలాది ఇళ్లు, పాఠశాలలు ధ్వంసమవగా, భారీగా ఆస్తి నష్టం సంభవించింది.

అధికారుల వివరాల ప్రకారం, పూంచ్ జిల్లాలో 9 మంది మృతి చెందగా, మరో ముగ్గురు గాయపడ్డారు. రాజౌరీ జిల్లాలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, ఇద్దరు గల్లంతయ్యారు, ఒకరు గాయపడ్డారు. గల్లంతైన వారి కోసం ఆర్మీ, పోలీసులు, స్థానిక బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ముఖ్యంగా పూంచ్ జిల్లాలోని సురన్‌కోట్ తహసీల్‌లో నష్టం తీవ్రంగా ఉంది.

ఈ రెండు జిల్లాల్లో కలిపి 130కి పైగా ఇళ్లు, 18 పాఠశాలలు, అనేక వాహనాలు దెబ్బతిన్నాయి. కొన్ని ప్రాంతాల్లో మొబైల్ కనెక్టివిటీ పూర్తిగా స్తంభించిపోయింది. వందలాది ఇళ్లకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. సుమారు 127 కనాల్స్ విస్తీర్ణంలో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా.విషయం తెలియగానే ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఢిల్లీలో తలపెట్టిన తన నిరసన కార్యక్రమాన్ని రద్దు చేసుకుని హుటాహుటిన జమ్మూకు చేరుకున్నారు. ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి సహాయక చర్యలను సమీక్షించారు. బాధితుల ప్రాణాలను కాపాడటమే తమ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ఇతర రాజకీయ నేతలు ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, బాధితులను ఆదుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.

# ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర

**మొదటిపేజీ తరువాయి**

రూపాయల నష్టం కలిగించేందుకు సిద్ధమయ్యారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ చేస్తూ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు గుప్పించారు.

**మా హయాంలో పురోగతి... ఇప్పుడు ప్రైవేటుపరం**

నవ్యాంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి పోర్టులే కీలకమని భావించిన తమ ప్రభుత్వం, రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల నిర్మాణంలో గణనీయమైన పురోగతి సాధించిందని జగన్ గుర్తుచేశారు. ఈ మూడు పోర్టులకు సంబంధించి భూసేకరణ, అన్ని రకాల చట్టబద్ధమైన అనుమతులు, ఆర్థిక వనరుల సమీకరణ వంటి అత్యంత క్లిష్టమైన పనులన్నీ తమ హయాంలోనే పూర్తయ్యాయని ఆయన వివరించారు. ప్రాజెక్టుల పూర్తి కోసం ఈపీసీ కాంట్రాక్టులను కూడా ఖరారు చేసి, 2024 జూన్ నాటికి నిర్మాణ పనుల్లో చెప్పుకోదగ్గ పురోగతిని సాధించామని తెలిపారు. ఇంత కష్టపడి ఒక రూపు తీసుకొచ్చిన పోర్టును ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం అప్పనంగా ప్రైవేటుపరం చేసేందుకు కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు.

**పోర్టుతో ముడిపడిన భారీ ప్రాజెక్టులు**

రామాయపట్నం పోర్టు వల్ల రాష్ట్రానికి అపారమైన ఆర్థిక ప్రయోజనాలు చేకూరనున్నాయని జగన్ తన పోస్టులో ప్రస్తావించారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) సుమారు రూ.1 లక్ష కోట్లకు పైగా పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్ పూర్తిగా రామాయపట్నం పోర్టుపైనే ఆధారపడి ఉందని తెలిపారు. ముడి చమురు దిగుమతికి ఈ పోర్టు కీలకం కానుందన్నారు.

అలాగే, ఇండోసోల్ సోలార్ సంస్థ ఏర్పాటు చేయనున్న గిగా స్కేల్ తయారీ ప్లాంటుకు కూడా ఈ పోర్టే ఆధారం అని తెలిపారు. ముడిసరుకుల దిగుమతికి, తయారైన సోలార్ మాడ్యూళ్ల ఎగుమతికి ఈ డీప్ వాటర్ పోర్టు అత్యంత అవసరమని పేర్కొన్నారు.వీటితో పాటు, వైఎస్సార్ కడప జిల్లాలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ నిర్మిస్తున్న ఉక్కు కర్మాగారానికి అవసరమైన ముడి ఇనుము, కోకింగ్ కోల్ వంటివి దిగుమతి చేసుకోవడానికి రామాయపట్నం పోర్టులో ఆ సంస్థ రెండు బెర్తులను అభివృద్ధి చేస్తోందని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టులన్నీ వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించడమే కాకుండా, రాష్ట్రానికి పన్నుల రూపంలో భారీ ఆదాయాన్ని సమకూరుస్తాయని జగన్ వివరించారు.

**రూ.3,500 కోట్ల నష్టానికి అమ్మకం**

ఇన్ని ఆర్థిక ప్రయోజనాలున్న రామాయపట్నం పోర్టును టీడీపీ ప్రభుత్వం ఓ భారీ స్కామ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తోందని జగన్ తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.4,929 కోట్లు ఖర్చు చేసి నిర్మిస్తున్న ఈ పోర్టును, కేవలం రూ.1,500 కోట్ల ముందస్తు చెల్లింపులకే ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తోందని ఆయన విమర్శించారు. దీనివల్ల రాష్ట్ర ఖజానాకు తీరని నష్టం వాటిల్లుతుందని, మిగిలిన రూ.3,500 కోట్లకు పైగా అప్పుల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే మోయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ పెద్దలకు నగదు ప్రవాహాలు సృష్టించడమే ఈ కుట్ర వెనుక ఉన్న అసలు లక్ష్యమని ఆయన ధ్వజమెత్తారు.

# బిల్లులు పాసయ్యేనా

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు కొన్ని గంటల ముందు కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో గందరగోళం చెలరేగింది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) రెబల్ ఎంపీలకు ఆహ్వానం పలకడాన్ని నిరసిస్తూ విపక్ష పార్టీల నేతలు సమావేశం నుంచి వాకౌట్ చేశారు. అయితే, ఇది కేవలం సాంకేతిక నిరసన మాత్రమేనని తెలిపి, కొద్ది నిమిషాలకే తిరిగి సమావేశంలో పాల్గొన్నారు.

సోమవారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల అజెండాను చర్చించేందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశం మొదలైన వెంటనే కాంగ్రెస్, టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, ఆప్, శివసేన (యూబీటీ) సహా పలు విపక్ష పార్టీల నేతలు నిరసనగా బయటకు వెళ్లిపోయారు.

టీఎంసీ నుంచి తిరుగుబాటు చేసిన సుమారు 20 మంది ఎంపీలు నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ)లో చేరారు. అయితే, ఈ విలీనానికి లోక్‌సభ స్పీకర్ నుంచి అధికారికంగా ఎలాంటి ఆమోదం లభించలేదని, పార్లమెంట్ రికార్డుల్లో వారు ఇంకా టీఎంసీ ఎంపీలుగానే ఉన్నారని విపక్షాలు వాదించాయి. పార్లమెంట్ వెబ్‌సైట్‌లో ఎన్‌సీపీఐ అనే పార్టీయే లేనప్పుడు వారిని ఎలా ఆహ్వానిస్తారని టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ ప్రశ్నించారు. ఇది నిబంధనలను ఉల్లంఘించడమేనని విపక్షాలు ఆరోపించాయి.

ఈ పరిణామంపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ.. స్పీకర్ వద్ద గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకున్న పార్టీలను ఆహ్వానించడం తమ బాధ్యత అని తెలిపారు. మరోవైపు, తమకు ఆహ్వానం అందడాన్ని ఎన్‌సీపీఐ నేత కకోలి ఘోష్ దస్తిదార్ స్వాగతించారు. ఈ ఘటనతో వర్షాకాల సమావేశాలు వాడివేడిగా సాగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సమావేశాల్లో నీట్ పరీక్షల లీకేజీలు, వ్యవసాయ సమస్యలు, రామాలయ విరాళాల అంశాలను లేవనెత్తాలని విపక్షాలు సిద్ధమవుతున్నాయి.

# ప్రయివేటు యూనివర్సిటీలు ఎందుకు పెట్టారు?

**వాటి లక్ష్యాలు ఏంటి?**

**బోధనా సిబ్బంది విద్యార్హతలు..**

**ఎంట్రన్స్‌కు ఉన్న నిబంధనలేమిటి?**

**ప్రయివేట్ యూనివర్సిటీల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ప్రశ్నలు**

**పూర్తి వివరాలతో అఫిడవిట్ సమర్పించాలని ఆదేశం**

**సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలతో యూనివర్సిటీల్లో తనిఖీలు**



**హైదరాబాద్‌జూలై 19((ప్రజావినికిడి):**

పెద్ద సంఖ్యలో ఏర్పాటవుతున్న ప్రయివేటు యూనివర్సిటీల వెనుక ఉన్న అసలు ఉద్దేశాలు, వాటిని ఏర్పాటు చేస్తున్న సంస్థలు/ వ్యక్తుల అసలు లక్ష్యాలు ఏమిటి..? ఆ యూనివర్సిటీల్లో బోధిస్తున్న వారికి ఉన్న విద్యార్హతలు ఏమిటి అనే దానిపై సర్వోన్నత న్యాయస్థానం దృష్టి సారించింది. అయేషా జైన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు విచారణలో తన దృష్టికి వచ్చిన అనేక ఫిర్యాదులను పరిశీలించిన సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా ప్రయివేట్ యూనివర్సిటీల్లో తనిఖీలకు ఆదేశం చింది. ప్రయివేట్ యూనివర్సిటీలు ఏకపక్షం గా వ్యవహరిస్తుండడంతో అసలు వాటి ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశాలు మొదలు వాటిలో అందుతున్న విద్యా ప్రమాణాల స్థాయి వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి పూర్తి వివరాలతో అఫిడవిట్లు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటు యూనివర్సిటీల్లో తనిఖీల కోసం కాలేజీయేట్ ఎడ్యుకేషన్ చైర్మెన్ అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీలో కన్వీనర్‌గా తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి, సభ్య కన్వీనర్‌గా జేఎన్‌టీయూ రిజిస్ట్రార్, సభ్యులుగా పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్, ఉస్మానియా యూనివర్సిటీ చీఫ్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్, టెక్నికల్ ఎడ్యుకేషన్ విద్యా కమిషనర్ అసిస్టెంట్ డైరెక్టర్ (అకడమిక్-సి)లను నియమించింది.

అవసరమైతే ఒక సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్‌ను నియమించుకునే అవ కాశాన్ని కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది.

# సర్ పై దృష్టి

ఆయన తెలిపారు. ఆదివారం టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సర్ పై నిర్వహించిన జూమ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్ ప్రక్రియను తేలిగ్గా తీసుకోవద్దని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 119 నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్‌పై 489 సమావేశాలు జరిగాయని సీఎం తెలిపారు. బాగా వెనుకబడిన నియోజకవర్గాల్లో ఇప్పటికైనా స్పందించాలని సూచించారు. చైర్మెన్ పదవులు, పార్టీ పోస్టులు కావాలని గాంధీభవన్ చుట్టూ తిరగొద్దని ఆశావహులను కోరారు. అలాంటి వారికి అపాయింట్‌మెంట్లు ఇవ్వొద్దని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కొందరు నాయకులు హైదరాబాద్‌లో కూర్చొని పనిచేయడం లేదని ఆయన తప్పుపట్టా రు. సోమవారం పది మంది ఇంచార్జి మంత్రు లు అన్ని జిల్లాల్లో సర్ పై సమీక్షా సమావేశాలు నిర్వహిస్తారని సీఎం వెల్లడించారు.

పార్లమెంట్ సమావేశాల్లో ఉన్నప్పటికీ ఎంపీలు ఎప్పటికప్పుడు సమీక్షలు జరపాలన్నారు. ఇంచార్జిలుగా వ్యవహరిస్తున్న చోట ఎంపీలు పనిచేయకపోతే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. పార్టీ పరంగా సర్ ఇంచార్జిలుగా ఉన్నవారు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని సూచించారు.ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జిలు, చైర్మెన్లు బీఎల్‌ఓల రిపోర్టుల కంటే బీఎల్ఏల రిపోర్టులను ఎక్కువగా పరిశీలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. బీఎల్ఓల రిపోర్టుల మీద మాత్రమే ఆధారపడితే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. పార్టీ పరంగా పని చేస్తున్న బీఎల్ఏలను నాయకులు సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు పూర్తిగా క్షేత్రస్థాయిలో ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. వచ్చే పది రోజులు ఎన్నికల ప్రచారం తరహాలో నియోజకవర్గాల్లో పర్యటించాలనీ, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇంచార్జిలు, కార్పొరేషన్ చైర్మెన్లు, సర్ కోసం నియమించిన పార్టీ ఇంచార్జిలు అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందేనని తేల్చి చెప్పారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
సోమవారం 20 జులై 2026

## సిద్ధాపుర్ డంపింగ్ యార్డ్ జీవోను రద్దు చేయాలని మంత్రి జూపల్లికి వినతి

**షాద్ నగర్,(ప్రజావినికిడి):** సిద్ధాపుర్ గ్రామ పరిధిలో ప్రతిపాదిత డంపింగ్ యార్డు ఏర్పాటుకు విడుదలైన జీవో నం 641 ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ జేఏసి ఛైర్మన్ అంబటి ప్రభాకర్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి,సర్పంచ్ బాసు నాయక్, ఆగిరు రవి కుమార్ గుప్తా అలాగే పరిసర గ్రామాల ప్రజలు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ డంపింగ్ యార్డు వల్ల స్థానికులకు అనేకమైన ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు..



## సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్‌గా మూడవత్ రాంబల్ నాయక్

జేఏసీకి ముఖ్య సలహాదారుగా రాజా వరప్రసాద్, సలహాదారుగా అబ్దుల్ రబ్ జామీని ఎంపిక..

కన్వీనర్లుగా ఎంఎస్ సత్యనారాయణ (బీఆర్ఎస్), దొడ్డి శ్రీనివాస్ (బీఎస్పీ), టంగుటూరి నరసింహారెడ్డి (సీపీఐ),ఈశ్వర్ నాయక్ (సీపీఎం), బిక్షపతి (డీఎస్పీ), మోహన్ సింగ్ (బీజేపీ)

కోఆర్డినేటర్లుగా పినపాక ప్రభాకర్ తదితరులు

సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటానికి జేఏసీ ఏర్పాటు

జీవో 641 రద్దు వరకు ఉద్యమం కొనసాగిస్తామని ఏకగ్రీవ తీర్మానం..




**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని మా కన్వెన్షన్ హాల్‌లో సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో అన్ని రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు,కార్మిక సంఘాలు, విద్యార్థి, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు,కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఐదు గంటలకు పైగా సాగిన సుదీర్ఘ సమావేశంలో సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జేఏసీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జేఏసీకి ముఖ్య సలహాదారుగా రాజా వరప్రసాద్, సలహాదారుగా అబ్దుల్ రబ్ జామీని ఎంపిక చేశారు. కోఆర్డినేటర్లుగా తిరుమలయ్య (పౌర హక్కుల సంఘం), పినపాక ప్రభాకర్‌ను నియమించారు.జేఏసీ చైర్మన్‌గా మూడవత్ రాంబల్ నాయక్ ఎన్నిక కాగా, కన్వీనర్లుగా ఎంఎస్ సత్యనారాయణ (బీఆర్ఎస్),దొడ్డి శ్రీనివాస్ (బీఎస్పీ), టంగుటూరి నరసింహారెడ్డి (సీపీఐ),ఈశ్వర్ నాయక్ (సీపీఎం), బిక్షపతి (డీఎస్పీ), మోహన్ సింగ్ (బీజేపీ),వడ్డే బాలయ్య,బొజ్జ శ్రీనివాస్ రెడ్డిని ఎన్నుకున్నారు.కో-చైర్మన్లుగా అర్జునప్ప (టీపీఎఫ్), పెంటనుల్ల నరసింహ మాదిగ (ఎంఆర్పీఎస్), బిచ్చా నాయక్ (ఎల్‌హెచ్‌పీఎస్), వరప్రసాద్ (బీసీ సేన),శ్రీకాంత్ (ఎస్ఎఫ్ఐ), ఆకాష్ (ఏఎస్ఎఫ్ఐ), రవీంద్రనాథ్ (పీఏవీ), రామ్‌చందర్ (పీకేఎం),పీజీ శ్రీనివాస్ (టీయూజేఏసీ), సత్యనారాయణ (పెండింగ్ ప్రాజెక్టుల జేఏసీ), బత్తుల జంగయ్య (వ్యవసాయ కార్మిక సంఘం)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ఈకో పార్క్ పేరుతో సిద్దాపూర్ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు జారీ చేసిన జీవో నెం.641ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.జీవో 641 రద్దు అయ్యే వరకు జేఏసీ ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని నిరంతర ఉద్యమాన్ని కొనసాగించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

# పుష్కర కాలపు కల.. సాకారమైన వేళ..

షాద్ నగర్ లో అమరవీరుల స్థూపం ఆవిష్కరణ.. - జేసీ వినతితో ఎమ్మెల్యే సొంత ఖర్చులతో నిర్మాణం..

ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు.. - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఉద్యమకారుల కృతజ్ఞతలు..





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలకు తెగించి పోరాడి చివరికి తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి సాధించుకున్న తెలంగాణలో ఇలాంటి అమరవీరుల కోసం ఒక స్తూపం ఏర్పాటు పుష్కర కాలంగా కలగానే మిగిలింది. ఉద్యమాల ఐకాసా నాయకులు ఎన్నిసార్లు ప్రయత్నించినా ఫలితం కనిపించలేదు. చివరికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో ఆ ప్రయత్నం సఫలం అయింది. పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ ఆవరణలో నిర్మాణం చేపట్టిన అమరవీరుల స్తూపాన్ని ఆదివారం మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమరవీరులకు జయ జయ నినాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది. ఎమ్మెల్సీ ఆచార్య కోదండరాం, గద్దర్ కూతురు వెన్నెల, శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ కూడా ఈ



కార్యక్రమానికి హాజరై అమరవీరులకు నివాళులు అర్పించడం విశేషం.ఐకాసా నాయకులు జనార్ధన్, పినపాక ప్రభాకర్, కరుణాకర్,టీజీ శ్రీనివాస్,గిరిధర్, కృష్ణయ్య, వంగూరి గంగిరెడ్డి,వి. రామారావు, సరాపు జగదీశ్వర్ తొలితరం ఉద్యమకారుడు నాగిళ్ళ గోపాలగుప్త, బిజెపి నాయకుడు శ్రీ వర్ధన్ రెడ్డి, మంగులాల్ నాయక్, కలంకార్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వీరులారా.. వందనం.. మహనీయులారా.. వందనం

మండల పరిషత్ ముందు మహనీయుల విగ్రహాలు..

గాంధీజీ, గద్దర్,బూర్గుల రామకృష్ణారావు,అబ్దుల్ కలాం, రాజా వెంకటరెడ్డి విగ్రహాల ఆవిష్కరణ..

విగ్రహాలను ఆవిష్కరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ కోదండరాం..

భారీ ఎత్తున హాజరైన నాయకులు, కార్యకర్తలు, కుల సంఘాల నేతలు..



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** వీరులారా.. వందనం.. మహనీయులారా.. వందనం.. అంటూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన ఉద్యమకారులు, పోరాట యోధులతో పాటు దేశానికి వన్నెతెచ్చిన శాస్త్రవేత్త విగ్రహావిష్కరణల సందడి పట్టణంలోని మండల పరిషత్ వద్ద కనిపించింది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో పట్టణంలోని పాత జాతీయ రహదారి పక్కన మండల పరిషత్ ప్రహరీ ముందు జాతిపిత మహాత్మా గాంధీ, బహుముఖ ప్రజ్ఞాశాలి, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు, స్వతంత్ర పోరాట యోధుడు రాజా వెంకటరెడ్డితో పాటు శాస్త్రవేత్తగా ప్రపంచం వ్యాప్తంగా దేశానికి వన్నె తెచ్చి, రాష్ట్రపతిగా నిస్వార్థ పాలనతో ప్రజల హృదయాలలో నిలిచిపోయిన అబ్దుల్ కలాం, యుద్ధనౌక గద్దర్ విగ్రహాలను మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కోదండరాంరెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవిష్కరించారు. ఈ మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించడం పట్ల కుల సంఘాల నాయకులు, ఆయా నాయకుల అభిమానులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ ఛైర్మన్ అగునూరు బస్వం,వైస్ ఛైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ అగ్గనూరు విశ్వం గిరిజన ఆదివాసి కోఆర్డినేటర్ పి.రఘు,చెంది తిరుపతి రెడ్డి, కృష్ణారెడ్డి, అగునూరు విశ్వం,సజీవన్, ముబారక్ అలీ ఖాన్ లతోపాటు ఐకాసా నాయకులు,కుల సంఘాల నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# నగరంలో జోరుగా కల్తీ పన్నీర్,చీజ్ దందా..

పాల పౌడర్, పామాయిల్, డాల్డాతో నకిలీ పాల ఉత్పత్తుల తయారీ.? -గ్రేటర్‌లో విచ్చలవిడిగా కల్తీ పన్నీర్,చీజ్ విక్రయాలు అధికారుల పర్యవేక్షణ ఎక్కడ.?

కల్తీ ఆహార మాఫియాపై పీడీ యాక్ట్ ఎందుకు అమలు చేయరని ప్రజల ప్రశ్న.?

**హైదరాబాద్,(ప్రజావినికిడి):** గ్రేటర్ హైదరాబాద్‌లో కల్తీ పాల ఉత్పత్తుల మాఫియా రోజురోజుకూ రెచ్చిపోతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదిగూడ కేంద్రంగా కొందరు అక్రమార్కులు పాల పౌడర్, పామాయిల్, డాల్డా,ఇతర పదార్థాలు ఉపయోగించి నకిలీ పన్నీర్, చీజ్ తయారు చేసి నగరంలోని పలు ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.కల్తీ ఆహార ఉత్పత్తులతో ప్రజలు విచిత్రమైన రోగాలతోపాటు భయంకరమైన రోగాలకు గురై తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. రాయదుర్గం, సుచిత్ర, సికింద్రాబాద్ మహంకాళి ఆలయం పరిసరాలు, కుషాయిగూడ, మౌలాలి, ఈసీఐఎల్ హౌసింగ్ బోర్డ్, నాగారం తదితర ప్రాంతాల్లో ఈ ఉత్పత్తులు విస్తృతంగా విక్రయిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కేవలం పన్నీర్, చీజ్ మాత్రమే కాదు, పామాయిల్, డాల్డా,రవ్వ,ఫుడ్ కలర్ వంటి పదార్థాలతో నకిలీ నెయ్యి కూడా తయారు చేసి మార్కెట్‌లో విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఈ ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.కల్తీ ఆహార పదార్థాల తయారీ కేంద్రాలపై తరచూ తనిఖీలు నిర్వహించాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు ఎక్కడ ఉన్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఖైరతాబాద్ జోన్ పరిధిలో ఉన్న ఫుడ్ ఇన్స్పెక్టర్ కనీసం ఫోన్ కూడా ఎత్తరని ఇక ఆ అధికారి ఏ పాటి విధులు నిర్వహిస్తున్నారో ఉన్నతాధికారులకె తెలియాలి.



అప్పుడప్పుడు దాడులు చేసి చిన్నచిన్న కేసులు నమోదు చేయడం తప్ప, అసలు సూత్రధారులను పట్టుకునే చర్యలు కనిపించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.తూతూ మంత్రంగా కేసులు నమోదు చేసి అక్రమార్కులకు ఊరట కల్పిస్తున్నారా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

కల్తీ ఆహారం తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారిపై సాధారణ కేసులు కాకుండా కఠిన చర్యలు తీసుకొని వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద కేసులు వేసి చర్యలు తీసుకుంటేనే ఈ మాఫియాకు అడ్డుకట్ట పడుతుందని సామాన్య ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే రోజురోజుకూ ఈ అక్రమ వ్యాపారం మరింత విస్తరించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారుగ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అనేక ప్రాంతాల్లో కల్తీ పాల ఉత్పత్తుల తయారీ, విక్రయాలు జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నప్పటికీ సంబంధిత విభాగాల అధికారుల స్పందన లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.జీహెచ్ఎంసీ ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు, ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారా.? లేక కార్యాలయాలకే పరిమితమయ్యారా.? అనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

ఇలాంటి అక్రమ దందాలకు కొందరు స్థానిక నాయకులు, మరికొందరు తమను తాము జర్నలిస్టులుగా చెప్పుకునే వ్యక్తులు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి డబ్బు కోసం కల్తీ మాఫియాకు సహకరించడం అత్యంత బాధ్యతారాహిత్యమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ప్రభుత్వం,ఫుడ్ సేఫ్టీ శాఖ, జీహెచ్ఎంసీ అధికారులు సమగ్ర తనిఖీలు నిర్వహించి, అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

# అమరవీరుల ఆశయాలు నెరవేరినప్పుడే నిజమైన నివాళి..

- ◆ఎక్సైజ్, పర్యాటకం, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి మంత్రి జూపల్లి..
- ◆షాద్ నగర్ నియోజకవర్గంలో నలుగురు అమరవీరుల కుటుంబాలకు రూ 4 లక్షల సాయం..
- ◆ అమరుల స్తూపమే సాక్ష్యం.. ఎమ్మెల్సీ కోదండరాం..
- ◆ఉద్యమకారులకు ఇళ్ల స్థలాల కోసం 20 ఎకరాలు కేటాయిస్తాం..
- ◆షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
- ◆మరుగున పడిన అసలైన ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వాలి:వెన్నెల గద్దర్..
- ◆"నా బిడ్డ త్యాగం వృథా కాలేదు".. భావోద్వేగానికి గురైన శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ..
- ◆ఉద్యమకారులకు న్యాయం చేసే ప్రభుత్వం ఇదే-మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి..
- ◆ఆత్మహత్యలు కాదు.. పోరాటమే పరిష్కారం బిజెపి నేత నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..
- ◆అమరవీరుల స్తూపం ఆశయాలకు మార్గదర్శకం..వంగూరి గంగిరెడ్డి..
- ◆శంకరన్నకే ఈ గౌరవం దక్కుతుంది.. ఉద్యమకారుడు ప్రభాకర్..
- ◆ఉద్యమకారులకు భారీగా సన్మానాలు..











షాద్ నగర్,(ప్రజావినికిడి):
తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలు పూర్తిగా సాకారమైనప్పుడే వారికి నిజమైన నివాళి అర్పించినవారమవుతామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక అదేవిదంగా పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో తెలంగాణ అమరవీరుల స్తూపం ఆవిష్కరణ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.
తెలంగాణ కోసం అసువులు బాసిన అమరవీరులు పవిత్రమైన త్యాగం చేశారని, వారు సాధించాలనుకున్న లక్ష్యాలను పాలకులుగా మనం అమలు చేసినప్పుడే వారి త్యాగాలకు అర్థం ఉంటుందని మంత్రి అన్నారు. శ్రీకాంతాచారి ఆత్మాహుతి తర్వాత తెలంగాణ ఉద్యమం మరింత ఉధృతమై జాతీయ స్థాయికి చేరుకుందని గుర్తు చేశారు. ప్రపంచం మెచ్చిన తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని పాలనలోనూ ప్రతిబింబించేలా ముందుకు సాగాలని సూచించారు. తెలంగాణ కోసం పెట్టుకున్న ఆశయాలు నెరవేరే వరకు ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని మరువకూడదని పిలుపునిచ్చారు. అదేవిధంగా షాద్ నగర్ లో తెలంగాణ ఉద్యమానికి బలైన నాలుగు కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున 4 లక్షల రూపాయలు ప్రభుత్వం ద్వారా అందజేస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఉద్యమకారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే శంకర్ లు ఘనంగా సన్మానించారు.

## అమరుల స్తూపమే సాక్ష్యం..
### ఎమ్మెల్సీ కోదండరాం

తెలంగాణ చరిత్రను కొందరు వక్రీకరిస్తున్నారని చరిత్ర పై నిందారోపణలు చేస్తున్నారని ఇది పూర్తిగా వాస్తవ విరుద్ధమని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు.సభలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనైతికంగా జరిగిందంటూ కొందరు అంటున్నారని అలాంటివారు అమరవీరుల స్థూపాన్ని చూడాలన్నారు. స్థూపమే 1200 మంది బలిదానాలకు సాక్ష్యం అన్నారు. తెలంగాణ పోరాటం పూర్తిగా ఆత్మగౌరవ పోరాటమని ఆయన అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థూపాన్ని ఏర్పాటు చేసి ఉద్యమకారులను ఎంతో గుర్తించాలని త్వరలోనే ఉద్యమకారులకు కూడా ప్రభుత్వ నుండి మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు.

## ఉద్యమకారులకు 20 ఎకరాల ఇళ్ల స్థలాలు :- ఎమ్మెల్యే శంకర్

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, గత పాలకులు ఉద్యమకారులను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. గద్దర్ వంటి మహనీయులను అవమానించారని,అమరవీరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మను కూడా పట్టించుకోలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడిచినా ఉద్యమకారుల సంక్షేమంపై సరైన దృష్టి పెట్టలేదని పేర్కొన్నారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గౌరవిస్తూ ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని నిజమైన ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు అందించేందుకు 20 ఎకరాల భూమిని త్వరలో కేటాయించనున్నట్లు సభ వేదికగా ప్రకటించారు. ఉద్యమకారులు ఐక్యతతో ముందుకు సాగి తమ హక్కులు సాధించుకోవాలని సూచించారు.













## మరుగున పడిన ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వాలి: వెన్నెల గద్దర్

రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్‌పర్సన్ వెన్నెల గద్దర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అనేక మంది ఉద్యమకారులు గుర్తింపు లేక మరుగున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరవీరుల కుటుంబాలకు పూర్తి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ చరిత్రను మనమే లిఖించుకోవాలని,తెలంగాణ ఉద్యమంపై సమగ్ర గ్రంథం వెలువడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.
అడవుల నుంచి సమాజంలోకి వస్తున్న కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. గద్దర్ చూపిన ఆశయాల మార్గంలో తాను కూడా పనిచేస్తానని తెలిపారు.

## "నా బిడ్డ త్యాగం వృథా కాలేదు" శంకరమ్మ భావోద్వేగం

మహిళా కమిషన్ సభ్యురాలు, అమరవీరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ సభలో భావోద్వేగంగా మాట్లాడారు. తన కుమారుడు ప్రాణత్యాగం చేస్తూ "జై తెలంగాణ" నినాదం చేశాడని గుర్తు చేసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు.అమరవీరుల కుటుంబాలకు అండగా నిలిచే నాయకులు ప్రతి ఊర్లో ఉండాలని ఆమె కోరారు. తన కుమారుడి త్యాగం వృథా కాలేదని, తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని అన్నారు.

## ఉద్యమకారులకు గుర్తింపు రావాలి:ప్రతాప్ రెడ్డి

షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉద్యమకారులకు తగిన గుర్తింపు లభిస్తోందన్నారు. తెలంగాణ కోసం తాను 17 సార్లు ఢిల్లీకి వెళ్లి పోరాడానని గుర్తు చేశారు. అమరవీరులు కలలుగన్న నీళ్లు, నిధులు, నియామకాలపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు.

## ఆత్మహత్యలు కాదు.. పోరాటమే మార్గం:శ్రీవర్ధన్ రెడ్డి

బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, పాలమూరు బిడ్డల త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన మహనీయుల సేవలను గుర్తు చేస్తూ, సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని, ఆత్మహత్యలు ఎప్పటికీ శరణ్యం కాదని సూచించారు.



## స్తూపం కాదు.. ఆశయాల దీపం:వంగూరి గంగిరెడ్డి

కవి,రచయిత వంగూరి గంగిరెడ్డి మాట్లాడుతూ, షాద్‌నగర్‌లో నిర్మించిన అమరవీరుల స్తూపం కేవలం నిర్మాణం కాదని, అది తెలంగాణ ఆశయాలను తరతరాలకు చాటే ఒక దీపమని అన్నారు. ఉద్యమకారులను గౌరవిస్తూ ఎమ్మెల్యే శంకర్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమని కొనియాడారు.

## శంకరన్నకే ఈ గౌరవం దక్కుతుంది.. ఉద్యమకారుడు ప్రభాకర్

ఉద్యమకారుడు పినపాక ప్రభాకర్ మాట్లాడుతూ, విగ్రహంతో పాటు అమరవీరుల స్తూపం నిర్మించిన ఘనత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కే దక్కుతుందని అన్నారు.గద్దర్ తదితర మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం కూడా ప్రశంసనీయమని తెలిపారు.
సభ ప్రారంభంలో తెలంగాణ అమరవీరులకు రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులర్పించారు.టీజేఏసీ నాయకులు మూలే జనార్ధన్, కరుణాకర్ నిర్వాహకులుగా వ్యవహరించగా, నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు







# రైతులకు ఎక్కడ అన్యాయం జరగదు..

### భూములు కోల్పోతున్న రైతులకు 500 గజాల భూమి..

### రైతులు సానుకూలంగా ఉన్న ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయి.. - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..



**శంషాబాద్, (ప్రజావినికిడి): జులై 19,** బహదూర్ గూడ గ్రామ రైతులకు ఎలాంటి అన్యాయం జరగదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఏ విధంగా ఇబ్బందులు తలెత్తకూడదని సదుద్దేశంతో ఉన్నారని భూములు కోల్పోతున్న రైతులకు 500 గజాలు ఇస్తున్నామని గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని బహదూర్గుడ గ్రామంలో రైతులు గత వారం రోజులుగా బుల్లెట్ ట్రైన్ విషయంపై భూములు కోల్పోతున్న అంశంలో నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఈ విషయంపై శనివారం జరిగిన ఉద్రిక్తత నేపథ్యంలో ఈరోజు శంషాబాద్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామంలో బుల్లెట్ ట్రైన్ భూ సేకరణ కార్యక్రమంలో భాగంగా గతం లోనే భూములు కోల్పోతున్న రైతులకు 500 గజాలు ప్లాటు ఇస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందని ఈ విషయంతో రైతులతో మాట్లాడిన తర్వాతే రైతులు అంగీకారము అయితేనే భూసేకరణకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని ఆయన అన్నారు. రైతులను రెచ్చగొట్టి ధర్నా చేయించడం పోలీసులపై తిరగబడడం పోలీస్ కళ్ళల్లో కారం చల్లడం మంచి పద్ధతి కాదన్నారు. ఏదైనా ప్రభుత్వంతో సామరస్యంగా మాట్లాడితే పనులవుతాయని సమస్య పరిష్కారం అవుతుందని అంతేకానీ ప్రతిపక్షాలు రైతులతో రాద్ధాంతాలు చేయిస్తున్నాయని ఇది కరెక్ట్ కాదన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం చేరిన విషయం రైతులకు కూడా తెలుసు అన్నారు. మండల పరిధిలోని బహదూర్ కూడా గ్రామ రెవెన్యూ పరిధిలో మొత్తం 13 ఎకరాల భూమి ఉందని, 600 ఎకరాల రైతులకు పట్టా పాస్ బుక్కులు ఇవ్వడంతో పాటు మరో 600 ఎకరాల భూములు కోల్పోతున్న రైతులకు 500 గజాల చొప్పున భూమి ఇవ్వడం జరుగుతుందని రైతులతో కూడా చెప్పడం జరిగిందన్నారు. రైతులు దానికి ఒప్పుకోవడం జరిగిందని రైతులకు ఎక్కడ అన్యాయం జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చూసుకుంటుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అయన అన్నారు. అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలకు అభ్యంతరం చెప్తే ఎలా అని ఆయన అన్నారు. రైతులు కూడా సంయమనం పాటించాలన్నారు.ఏ విధమైన అన్యాయం జరగదు అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, దూడల వెంకటేష్,నీరటి రాజు ముదిరాజ్, కోలన్ మహేందర్ రెడ్డి,శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,వివిధ గ్రామాల సర్పంచులు సుల్తాన్పల్లి ప్రభాకర్ గౌడ్, పారేపల్లి శ్రీనివాస్ గౌడ్,ప్రవీణ్ కుమార్,మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం..

### బహుదూర్ గూడా గ్రామం రైతులకు సంఘీభావం తెలిపిన

### మల్కాజిగిరి చేవెళ్ల ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి..ఈటెల రాజేందర్..





**శంషాబాద్, (ప్రజావినికిడి): జులై 19,**

రైతులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని బహదూర్గుడ గ్రామంలో ఆదివారం రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీలు మాట్లాడుతూ, బహదూర్గుడ గ్రామంలో బుల్లెట్ ట్రైన్ టెర్మినల్ పేరుతో రైతులకు తగిన న్యాయం చేయకుండా భూములు లాక్కోవాలని చూడడం ఎంత మాత్రం సరికాదని వారు అన్నారు. వందలాది మంది రైతుల జీవితాల పై ఆధారపడి ఉన్న భూములను అన్యాయంగా దాదా పారువందల యాభై ఎకరాల భూమిని ప్రభుత్వం లాక్కోవడానికి ప్రయత్నం చేయడం చాలా దుర్మార్గపు చర్య అన్నారు. రైతులకు భూమి పట్టాలిస్తామని చెప్పి మోసం చేస్తున్నారని, రైతుల నుండి భూమిని దౌర్జన్యంగా లాక్కుంటున్నారని అన్నారు. స్థానిక శాసనసభ్యులు రైతుల బాధలు పట్టించుకోకుండా ఎక్కడికి పోయాడని 20 ఏళు ్లగా బహుదూర్ కూడా గ్రామ రైతులకు పాసుబుక్కులు ఇస్తామని చెప్పి రైతుల భూములను ప్రభుత్వం లాక్కునే వరకు కాలయాపన చేశారని ఈ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదన్నారు.ఈ పేద రైతులపై ప్రజలపై ఎందుకు అంత చిన్న చూపు ఉందో తెలియాలి అన్నారు.గ్రామ రైతులకు అండగా మేము ఉంటామని రైతులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరిగే పరిస్థితి రానివ్వమని, న్యాయం జరిగే వరకూ ఈ విషయాన్ని వదిలిపెట్టే పరిస్థితి లేదని సమస్య పరిష్కారం అయ్యే విధంగా గ్రామస్తులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం దిగి వచ్చేంతవరకు పెద్ద ఎత్తున నిరసనలు జరుగుతాయి అని ఎంత దూరమైన వెళ్తామని అన్ని విధాలుగా గ్రామ రైతులకు అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మైలార్ దేవులపల్లి కాంటెస్ట్ ఎమ్మెల్యే కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా భాజపాధ్యక్షులు రాజగోపాల్ గౌడ్, భాజపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమరుల వీరుల స్థూపం ఏర్పాటుచేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమర వీరుల త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఆ మహనీయుల త్యాగానికి కేవలం మాటల్లో నివాళులు అర్పించడం కాదు,చేతల్లో గౌరవం చూపించడం నిజమైన నాయకత్వం.షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అదే చేసి చూపించారు. ప్రభుత్వ నిధులకోసంఎదురుచూడలేదుడ ఎవరి సహాయం కోసం ఎదురు చూడ లేదు,తన సొంత ఖర్చులతో అమర వీరుల స్తూపాన్ని ఏర్పాటు చేసి, అమరుల పట్ల తనకున్న గౌరవాన్ని కార్యరూపంలో చూపించారు.

ఈ రోజుల్లో ప్రజాధనంతో పనులు చేసి, వాటిపై వ్యక్తిగత ప్రచారం చేసుకునే నాయకులు ఎందరో ఉన్నారు.కానీ తన సొంత ధనంతో ప్రజల చరిత్రను కాపాడాలని,అమరుల త్యాగాన్ని భావితరాలకు గుర్తుండేలా చేయాలని నిర్ణయించుకున్న నాయకుడు వీర్లపల్లి శంకర్. ఇదే నాయకత్వానికి అసలు నిర్వచనం.రాజకీయ విభేదాలు ఉండొచ్చుడ సిద్ధాంతాలు వేరుగా ఉండొచ్చు.. కానీ మంచి పనిని మెచ్చుకునే సంస్కృతి ఉండాలి. అందుకే ఎప్పుడూ విమర్శించే వారు సైతం ఈ కార్యక్రమాన్ని చూసి "శభాష్ శంకర్" అని అభినందించక తప్పలేదు. ఎందుకంటే ఇది రాజకీయ ప్రదర్శన కాదు.. అమరుల త్యాగానికి అంకితమైన గౌరవ వందనం.అమరుల ఆశయాలను గుండెల్లో పెట్టుకుని,వారి త్యాగాన్ని రాతిలో చెక్కించి చరిత్రకు సాక్ష్యంగా నిలబెట్టిన ఈ నిర్ణయం తరతరాలకు స్ఫూర్తినిస్తుంది.

ప్రజల కోసం పనిచేసే నాయకుడు ఎలా ఉండాలో,బాధ్యత అంటే ఏమిటో, విలువలు అంటే ఏమిటో షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ తన చేతలతో నిరూపించారు.

అమరుల త్యాగం ఎన్నటికీ వృథా కాదు,వారి ఆశయాలు సజీవం,అలాంటిమహనీయులకు గౌరవంగా తన సొంత ఖర్చుతో అమర వీరుల స్తూపాన్ని నిర్మించి,విమర్శకుల చేతకూడా"శభాష్"అనిపించుకున్న మన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి హృదయపూర్వక అభినందనలు.నాయకులు చాలా మంది ఉంటారు.కానీ చరిత్రలో నిలిచిపోయే నాయకులుకొందరే.అలాంటినాయకత్వానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిదర్శనం.

## ఒంటిపై పెట్రోల్ పోసుకొని మహిళ ఆత్మహత్య



**శంషాబాద్ (ప్రజావినికిడి): జులై 19,** అనారోగ్యంతో ఓ మహిళ ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా,శంషాబాద్ మండల పరిధిలోని మేకల బండ తండా గ్రామానికి చెందిన కదావత్ శాంతి(48) కూలి గత కొంతకాలంగా అనారోగ్యానికి గురికాగా బీపీతో పిచ్చిగా ప్రవర్తించేదని ఈనెల 15న బట్టలు ఉతుకుతూ ఏడుస్తూ ఉండగా సముదాయించి ఇంట్లోకి వెళ్ళమని చెప్పగా ఇంట్లోకి వెళ్లిన కొద్దిసేపటికి పెట్రోల్ వంటిపై పోసుకొని నిప్పంటించుకొని కేకలు వేస్తుండగా అక్కడున్న వాళ్ళు వెంటనే మంటలను ఆర్పి చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ ద్వారా ఉస్మానియా ఆస్పత్రికి తరలించడం జరిగిందని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం నాడు ఉదయం 9 గంటల ప్రాంతంలో డ్యూటీ డాక్టర్లు మృతి చెందిందని తెలపడం జరిగిందని అన్నారు. అనారోగ్యం కారణంగా ఆత్మహత్య చేసుకున్నదని దీనిలో ఎవరికి ఎలాంటి అనుమానం లేదని కుటుంబ సభ్యులు తెలపడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## "సమస్తలోకా:"సుఖినోభవంతు అంటూ"
## విరాట పర్వం పఠించిన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

### సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని ప్రత్యేక పూజాది కార్యక్రమాలు





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
జానంపేటలోని స్థానిక శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు విరాట పర్వం పఠించారు.మహా భారతంలో విరాట పర్వానికి విశిష్ట స్థానం ఉందని,దీనిని పఠించడం ద్వారా సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండుతాయని విశ్వాసం ఉందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన దేశ,రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని,రైతులకు పుష్కల వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, "సమస్త లోకాః సుఖినో భవంతు" అనే సంకల్పంతో విరాట పర్వం పఠించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ భక్తులు, పట్టణ ప్రముఖులు, పెద్దలు,స్థానిక ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ సమస్యకు స్పందించిన సర్పంచ్



**వాజేడు,జులై 20,(ప్రజావినికిడి):**
వాజేడు మండలంలోని నాగారం గ్రామంలో మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బోదెదేబోయి కృష్ణ ఇంట్లో కి నీటి నిల్వలు విషయంలో స్పందించి సర్పంచ్ బోడెబోయిన స్వరూప వెంటనే జెసిబి ద్వారా మరమ్మతులు చేపించి ప్రజలకి ఇబ్బంది కలగకుండా ప్రజలను సమస్యలు తీర్చి ఆదుకుంటున్న సర్పంచ్ వాజేడు వారికి బిల్లు రాకపోయినా సొంత ఖర్చులతో చెట్లనీ తొలగించడం ఇబ్బంది లేకుండా నిల్వ ఉన్న నీటిని గ్రామ పెద్దల సహకారంతో తీసేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దలు ఆలం సీతారామయ్య, కృష్ణ,రామన్న, పోసేటి ఎర్రయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## అడవి జలపాతం లో హైదరాబాద్ యువకుడు మృతి





**వాజేడు,జులై 19(ప్రజావినికిడి):**
మండలంలో దూలాపురం ఫారెస్ట్ రేంజ్ లో అరుణాచలపురం అడవిలో నిషేదిత గుండం జలపాతం లో స్నానానికి దిగి హైదరాబాద్ యువకుడు అఫరుద్దీన్, (27) మృతి ఆదివారం సెలవు దినం కావడంతో స్నేహితులతో కలిసి యాత్రకు వచ్చారు ఫారెస్ట్ అధికారుల కళ్ళు గప్పి అరుణాలపురం అడవి మార్గంలో గుండం జలపాతం వద్దకు చేరుకొని స్నానానికి దిగినట్లు సమచారం స్నేహితులతో కలిసి స్నానానికి లోతైన ప్రాంతాలో దిగడంతో అఫరుద్దీన్ మునిగిగిపోయాడు ఇది గమనించిన తోటి స్నేహితులు అతనిని ఒడ్డుకు చేర్చి సిపిఆర్ చెయ్యగ పలితం లేకపోయింది విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు పోలీసులు ఘటన స్థలికి చేరుకొని వివరాలు సేకరించి మృతదేహని పోస్టుమార్టం నిమిత్తం ఏటూరునాగారం తరలించినట్లు తెలిసింది పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సిఉంది

# తెలంగాణ అమరవీరుల ఆశయ సాధనే నిజమైన నివాళి..

**ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను కలిసిన షాద్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**మాజీ ఎమ్మెల్యే బి.కిష్టయ్య.. మాజీ జెట్పీటీసీ.తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**

**తెలంగాణ అమరవీరుల త్యాగాలు స్ఫూర్తి దాయకం**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**షాద్‌నగర్‌లో తెలంగాణ అమరవీరుల స్తూపం ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ, తెలంగాణ ప్రముఖ ఉదయకారులు ప్రొఫెసర్ కోదండరాంను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే బి. కిష్టయ్య మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని,వారి ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మితమవుతున్న అమరవీరుల స్మారక స్తూపాలు తెలంగాణ చరిత్రను సజీవంగా నిలబెట్టడంతో పాటు యువతలో ఉద్యమ స్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు. అనంతరం ప్రొఫెసర్ కోదండరాంతో షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి,ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి దిశగా చేపట్టాల్సిన చర్యలపై ఆత్మీయంగా చర్చించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కొనసాగాలని, తెలంగాణ సాధన కోసం అమరులైన వీరుల ఆశయాలు నెరవేరేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ మర్యాదపూర్వక భేటీలో పలువురు ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, స్థానిక నాయకులు పాల్గొని ప్రొఫెసర్ కోదండరాం కు కృతజ్ఞతలు తెలిపారు.

# స్వాద్‌స్పైస్ హోటల్ ఘనంగా ప్రారంభోత్సవం

**నాగోల్,(ప్రజావినికిడి):** నాగోల్ ఎక్స్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన స్వాద్ స్పైస్ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.పార్టీ యువ నాయకుడు పోచంపల్లి రాజేందర్ రెడ్డి (పిఎంఆర్ రాజు) పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హోటల్ యాజమాన్యానికి వ్యాపారంలో విశేష విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, ప్రజలకు నాణ్యమైన రుచికరమైన ఆహార సేవలు అందించాలని అభినందనలు తెలిపారు.



# నాగోల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ చేతుల మీదుగా "నేను సైతం 2.0" కార్యక్రమంలో భాగంగా 16 సీసీటీవీ కెమెరాల ఆవిష్కరణ..

**నాగోల్,(ప్రజావినికిడి):**
మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా వినూత్నంగా చేపట్టిన "మీ సురక్ష" కార్యక్రమంలోని "నేను సైతం 2.0" కార్యక్రమం కింద నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రమణంద కాలనీలో కాలనీ వాసులు స్వచ్ఛందంగా తమ సొంత ఖర్చుతో 16 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నారు.

ఈ సందర్భంగా నాగోల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ చేతుల మీదుగా సీసీటీవీ కెమెరాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ మాట్లాడుతూ, నేరాల నియంత్రణ, నేరాల ఛేదన, ప్రజల భద్రతకు సీసీటీవీ కెమెరాలు ఎంతో కీలకమైనవని తెలిపారు. ప్రతి కాలనీ, అపార్ట్‌మెంట్, వ్యాపార సంస్థల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలను నివారించడంతో పాటు నేరస్తులను త్వరగా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని వివరించారు.



ప్రజల భాగస్వామ్యంతో పోలీసింగ్ మరింత సమర్థవంతంగా సాగుతుందని పేర్కొంటూ, ఈ కార్యక్రమంలో భాగస్వాములైన రమణంద కాలనీ నివాసులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో సెక్టర్ సబ్ ఇన్స్పెక్టర్ బి. ఉమ అదేవిదంగా రమణంద కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు.. అర్. ఎస్.అర్.ఎ ప్రసాద్,ప్రధాన కార్యదర్శి డి ఎస్ ఆర్.మూర్తి, కోశాధికారి శ్రీ హనుమంతరావు తదితర కాలనీ ప్రతినిధులు, నివాసులు పాల్గొన్నారు.

# బహదూర్‌గూడ రైతులను పరామర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..

**సబితా ఇంద్రారెడ్డి ముందు కన్నీటి పర్యంతమైన రైతులు**

**రైతుల భూములు తీసుకుంటే ఊరుకోం.. రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి..**





**శంషాబాద్, (ప్రజావినికిడి): జులై 19,** శంషాబాద్ మండల పరిధిలోని బహదూర్‌గూడలో భూములు కోల్పోతున్న రైతులను మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పరామర్శించారు. ప్రభుత్వం అక్రమంగా లాక్కుంటున్న తమ భూములను కాపాడాలని మహిళా రైతులు సబితా ఇంద్రారెడ్డి వద్ద బోరున విలపించారు. బాధిత రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగాఉంటుందని ఆమె వారికి భరోసానిచ్చారు ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి రైతుల భూ సమస్యలపై నిన్న హైడ్రా ఆధ్వర్యంలో చేసిన హైదరాబాద్ నేపథ్యంలో బహదూర్ గూడ గ్రామ రైతులకు మద్దతు తెలపడానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామానికి చేరుకున్నారు. మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి,కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ,

బహదూర్ గూడ రైతులు తాతలు ముత్తాతల నుండి ఈ పొలంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు నిజంగా ఈ ప్రభుత్వానికి మనసు ఉంటే, ప్రభుత్వ పెద్దలకు మానవత్వం ఉంటే పేద రైతుల భూములు లాక్కోవడం మానేసి టెక్నికల్ గా ఏదైనా సమస్య ఉంటే అది సరిచేసి రైతులకు పట్టాలు చేసి ఇవ్వాలన్నారు. ఈ భూమి



గురించి ఎవరు మాట్లాడినా పోలీసుల ముందు పెట్టి దౌర్జన్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. బుల్లెట్ ట్రైన్ కోసం భూములు కావాలంటే శంషాబాద్ ఎయిర్ పోర్టు లో 5000 ఎకరాల భూమి ఉంది కావాలంటే అక్కడ నుండి తీసుకోవాలన్నారు. బుల్లెట్ ట్రైన్ ఎక్కడి నుంచి ఎక్కడికొస్తుందని సమాచారం ఇస్తున్నారా అని ప్రశ్నించారు బహదూర్ గూడ లో భూములు తీసుకొని బుల్లెట్ ట్రైన్ ఇక్కడే తిరుగుతుందా ఎద్దేవచేశారు. హైడ్రాధికారులు రైతుల దగ్గర రైతుల భూములు లాక్కొని 30 వేల కోట్ల భూములు కబ్జా నుంచి విడిపించామని చెప్పుకుంటున్నారు కానీ,రైతుల భూములు లాక్కొని వారినే కబ్జాకోరులుగా చూపిస్తున్నారు ఇది క్షమించరాని నిజం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అరాచకమైనటువంటి పరిపాలన జరుగుతోందని అందుకు నిదర్శనం బహదూర్ గూడ గ్రామంలో రైతులపై చేస్తున్న దౌర్జన్య కాండమే సాక్ష్యం అని అన్నారు. 70 సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ వస్తున్న భూమిని ఈ భూములపై నిజమైన హక్కు రైతులకే ఉంటుందని మిమ్మల్ని ఎవరు ఏమి చేయలేరని వారికి మద్దతు తెలిపారు. నేడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులను భయభ్రాంతులకు గురి చేస్తూ వారికి సరైన న్యాయం చేయకుండా రైతులకు చెప్పాపెట్టకుండా హైడ్రా అధికారులతో ఫెన్సింగ్ వేయించడం ఎంతవరకు కరెక్ట్ అని వారు అన్నారు. గ్రామంలో కరెంటు లేకుండా రైతులను నిర్బంధించడం రైతుల నుండి భూములు లాక్కోవాలని చూస్తే హైకోర్టు ద్వారానే సమాధానం ఇస్తామని రైతులకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య, మంచర్ల మోహన్ రావు,మాజీ జెడ్పిటిసి బుర్కుంట సతీష్,బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కోలన్ ప్రదీప్ రెడ్డి, మంచర్ల శ్రీనివాస్, దీపా మల్లేష్, రాజేందర్, చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం...ఆత్మరక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం !

**జూలై 19, (ప్రజావినికిడి):**
దొంగలుపడ్డ ఆరు నెలలకు ...అన్న చందంగా ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు కావస్తున్న తరుణంలో ఇప్పుడు ధరణిపై విచారణకు ఓ కమిటీని వేయాలని రేవంత్ సర్కార్ తీసుకున్న నిర్ణయం నవ్వులు తెప్పించేదిగా ఉంది. కెసిఆర్, బిఆర్ఎస్ అవినీతిపై పెద్దపెద్ద మాటలు మాట్లాడి అధికారంలోకి వచ్చిన రేవంత్ ఇప్పటి వరకు పైసా అవినీతిని నిరూపించ లేకపోయారు. కాళేశ్వరం, ధరణి, ఈ కార్ రేస్, పవర్ ప్లాంట్లు, విద్యుత్ ఒప్పందాలు తదితర అంశాలన్నీ ఇప్పుడు ప్రచార వస్తువుగా మారాయి. కేవలం బిఆర్ఎస్‌పై రాజకీయంగా పైచేయి సాధించేందుకు మాత్రమే విమర్శలు చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా కాళేశ్వరం కూలేశ్వరం అంటూ చేసిన ఆరోపణల్లో ఇంచు కూడా ముందుకు కదలలేదు. లక్షకోట్లు పెట్టిన ప్రాజెక్ట్ పడావు పడ్డది. దానిని ఎలాగైనా వినియోగంలోకి తేవడం ద్వారా ప్రజాధనాన్ని కాపాడాలన్న ముందుచూపు లేకుండా పోయింది. ఎంతసేపు రాజకీయంగా విమర్శలు తప్ప ఈ ప్రభుత్వం గత బిఆర్ఎస్ చేసిన అవినీతిపై ఎలాంటి పురోగతి సాధించలేదు. రేవంత్ రెడ్డి దీనిని కేవలం రాజకీయంగా ఉపయోగించు కుని బిఆర్ఎస్‌ను భ్రష్టు పట్టించే యోచనలో ఉన్నారా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఎందుకంటే కాళేశ్వరాన్ని పక్కన పెట్టి ఇప్పుడు మళ్లీ ప్రాణహిత అంటూ పల్లవి అందుకున్నారు. ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడం, వినిగింలోకి ఎలా తేవడం అన్న ఆలోచన పక్కన పెట్టారు. అందుకే నిత్యం కాళేశ్వరం ప్రాజెక్టు వివాదం కొనసాగుతూనే ఉంది. రాజకీయ విమర్శలకు కాళేశ్వరం వేదికగా మారుతోంది. పరస్పర విమర్శలు తప్ప గోదావరి జలాలను ఎలా ఉపయోగించుకోవాలన్నది ఆలోచించడం లేదు. కాలేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటి విడుదల వ్యవహారం కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు, పరస్పర ప్రజెంటేషన్లకు కేంద్రంగా మారింది. ఎల్‌నినో ప్రభావంతో వానలు వెనక్కి పోయాయి. మరో వైపు కాళేశ్వరం నుంచి గోదావరి జలాలు తరలింపు అసాధ్యమని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని పూర్తి చేసినప్పటికీ మెడిగడ్డ వద్ద కొన్ని పిల్లర్లు కుంగడంతో ఇక అది పనికిరాదన్న రీతిలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మోటర్లు, కాలువలు అంతా వృధా అవుతున్నాయి. ఇదే విషయాన్ని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ప్రస్తావిస్తే.. ఆయనను బిఆర్ఎస్ ఏజెంట్‌గా అభివర్ణించి విమర్శలతో దాడి చేశారు. నిజానికి గత 2023 శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్ ఓటమిలో కాళేశ్వరం, ధరణి అక్రమాలు ప్రధాన భూమిక పోషించాయి. అధికారంలోకి రావడానికి అనేకానేక హామీలు, వాగ్దానాలు గుప్పించిన రేవంత్ సర్కార్ ఇప్పుడు గుడ్డెద్దు చేలో పడ్డదన్నట్లుగా సాగుతున్నారు. పదికాలాలపాటు పనికి వచ్చే పనులు చేయడం లేదు. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎలాంటి విధానం అనుసరించాలన్న దానిమీద సరైన అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారు. కాళేశ్వరం పిల్లర్లను పునరుద్దరించే ప్రయత్నాలు చేసి, నీటిని వినియోగంలోకి తీసుకుని వచ్చివుంటే, ఈయేడు



మంచి ఫలితాలు వచ్చేవి. ప్రభుత్వానికి మంచిపేరు వచ్చేది. కానీ కాళేశ్వరం ప్రాజెక్టను ఉపయోగించరాదన్న మొండి వైఖరితో రేవంత్ ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఆ ప్రాజెక్టు భద్రత ప్రమాదంలో ఉందని నేషనల్ డామ్ సేఫ్టి అథారిటి చెప్పిందని, అందువల్ల అక్కడ నీటిని వినియోగంలోకి తసీఉకుని రావడం అసాధ్యమని చెబుతున్నారు. కాళేశ్వరం ఎటిఎంగా మారిందని గతంలో బిజెపి కూడా ఆరోపించింది. రేవంత్ రెడ్డి కూడా ఇదే ప ÷-రచారం చేశారు. పోనీ అలాగని ఇందులో జరిగిన అవినీతిని వెలికితీసి కెసిఆర్ తదితరులను దోషులుగా నిలబెట్టి ఉంటే రేవంత్ ఇమేజ్ పెరిగేది. కానీ ఆరోపణలతోనే రెండున్నరేళు ్లగా కాలయాపన చేస్తున్నారు. కాళేశ్వరం కమిషన్‌ను కూడా ఏర్పాటు చేశారు. జస్టిస్ పిసి ఘోష్ కమిటీ రిపోర్టుపై హైకోర్టు స్టే విధించింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి ఇరిగేషన్ మంత్రి హరీష్ రావులను అరెస్టు చేస్తారేమో అన్నంతగా ప్రచారం జరిగింది. అంతా తుస్సుమంది.

ఇప్పుడు కమిషన్ రిపోర్టుకు కూడా పెద్ద విలువ లేకుండా పోయిందా అన్న అనుమానాలు వస్తున్నాయి. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు బారేజీలైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద నీరు నిల్వచేసి పంప్‌హౌస్‌ల ద్వారా నీటిని తోడి ఆయా ప్రాంతాలలో ఉన్న రిజర్వాయిర్‌లను నింపాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. ఇందుకు రేవంత్ ససేమిరా అనడంతో చంద్రబాబు కోసం గోదావరి జలాలలను కిందికి జారవిడుస్తున్నారని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఒక వైపు వర్షాభావ పరిస్థితులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అందువల్ల వర్షాలు తక్కువగా ఉన్న ప్రాంతాలకు నీరు ఎలా ఇవ్వవచ్చా అన్నదానిపై ఆలోచన చేసి ఉండాల్సింది. కేసీఆర్ కట్టించినంత మాత్రాన ఆ ప్రాజెక్టు కెసిఆర్‌ది అయిపోదు. ఇదంతా ఒక ఎత్తయితే ఇప్పుడు రాజకీయంగా రేవంత్‌ను ఏకిపారేయడంలో బిఆరెస్ మెల్లగా పైచేయి సాధిస్తోంది. మంత్రులు అవినీతిలో కూరుకు పోయారని కెటిఆర్, హరీష్ రావులు రోజూ విమర్శలు చేస్తున్నారు. కమీషన్లు లేనిదే మంత్రులు కాలు బయటపెట్టడం లేదని అంటున్నారు. ఈ ఎదురుదాడితో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఓ రకంగా ఆత్మరక్షణలో పడిపోయింది. సింగరేణి తదితర విషయాల్లో గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్లు అయ్యింది. ఈ క్రమంలోనే వాదోపవాదాలు, విమర్శ, ప్రతి విమర్శలతో రాజకీయ వేడెక్కింది. అవినీతి అంటూ ఆరోపించిన రేవంత్ నిరూపించలేదు. దీనికి బదులుగా కేటీఆర్, హరీష్‌రావులే గట్టిగా బదులు ఇస్తున్నారు. దీనివల్ల కూడా రేవంత్ అసహనానికి గురి అవుతున్నారనిపిస్తోంది. ఒక వేళ నిజంగానే గోదావరి నీటిని లిఫ్ట్ చేయడంలో ఇబ్బంది ఉంటే, ఎన్‌డిఎస్‌ఎ నివేదికపై అఖిలపక్షం నిర్వహించి చర్చ చేయాలి. బారేజీల వద్దకు, పంప్ హౌస్‌ల వద్దకు రిటైర్డ్ ఇంజనీర్లను తీసుకునివెళ్లి ఇరిగేషన్ అధికారుల ద్వారా పరిస్థితిని వివరించాలి. కానీ ఇవేవీ చేయకపోవడంతో ఇప్పుడు కాళేశ్వరమే బిఆర్ఎస్‌కు ఆక్సిజన్ నింపుతోంది.

# అర్జెంటీనా అటాకింగా? స్పెయిన్ డిఫెన్స్ మంత్రమా? కాసేపట్లో ఫిఫా వరల్డ్ కప్ ఫైనల్




**ఫిఫా**
**ప్రపంచకప్ 2026 ఫైనల్లో**
**అర్జెంటీనా, స్పెయిన్ అమీతుమీ**
**వరుసగా రెండోసారి కప్పు గెలవాలని చూస్తున్న మెస్సీ సేన**
**16 ఏళ్ల నిరీక్షణకు తెరదించి రెండో టైటిల్ కొట్టాలని స్పెయిన్ పట్టుదల**
**అందరి దృష్టి 39 ఏళ్ల మెస్సీ, 19 ఏళ్ల యువ సంచలనం యమాల్‌పైనే**
**అర్జెంటీనా అటాకింగ్ వర్సెస్ స్పెయిన్ డిఫెన్స్ మధ్య ఆసక్తికర పోరు**

ఫుట్‌బాల్ అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న అతిపెద్ద ఫిఫా ప్రపంచకప్ 2026 తుది అంకానికి చేరుకుంది. న్యూయార్క్‌లోని మెట్‌లైఫ్ స్టేడియం వేదికగా ఈ అర్ధరాత్రి 12.30 గంటలకు ప్రారంభం కానున్న ఫైనల్ సమరంలో... అర్జెంటీనా, స్పెయిన్ జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న అర్జెంటీనా వరుసగా రెండోసారి టైటిల్ గెలిచి చరిత్ర సృష్టించాలని చూస్తుండగా, 16 ఏళ్ల నిరీక్షణకు తెరదించి రెండోసారి ప్రపంచ విజేతగా నిలవాలని స్పెయిన్ పట్టుదలగా ఉంది. ఈ తుది పోరులో అందరి కళ్లూ అర్జెంటీనా కెప్టెన్, ఫుట్‌బాల్ మాంత్రికుడు లియోనల్ మెస్సీపైనే ఉన్నాయి. నాలుగేళ్ల క్రితం ఖతార్‌లో ఫ్రాన్స్‌పై అర్జెంటీనాకు కప్పు అందించి చరిత్ర సృష్టించిన మెస్సీ, అదే మ్యాజిక్‌ను పునరావృతం చేయాలని ఉవ్విళ్లూరుతున్నాడు. 39 ఏళ్ల వయసులో, బహుశా తన కెరీర్‌లో ఇదే ఆఖరి ప్రపంచకప్ ఆడుతున్న మెస్సీ, ఈ టోర్నీలోనూ అద్భుత ఫామ్‌తో జట్టును ముందుండి నడిపిస్తున్నాడు. ఇప్పటివరకు 8 గోల్స్, 4 కీలక అసిస్ట్‌లతో జట్టును అజేయంగా ఫైనల్‌కు చేర్చాడు. 1962లో బ్రెజిల్ తర్వాత వరుసగా రెండు ప్రపంచకప్‌లు గెలిచిన జట్టుగా అర్జెంటీనాను నిలబెట్టి, తన కెరీర్‌కు ఘనమైన వీడ్కోలు పలకాలని మెస్సీ భావిస్తున్నాడు. అయితే, మెస్సీ కలను అడ్డుకోవడానికి స్పెయిన్ యువ సంచలనం, 19 ఏళ్ల లామిన్ యమాల్ సిద్ధంగా ఉన్నాడు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, 2007లో మెస్సీ ఒక పసికందుగా ఉన్న యమాల్‌ను చేతుల్లోకి తీసుకుని ఫొటో దిగాడు. అప్పుడు తాను ఎత్తుకున్న పిల్లాడే, ఇప్పుడు ప్రపంచకప్ ఫైనల్ ప్రత్యర్థిగా నిలుస్తాడని బహుశా ఊహించి ఉండడు. యమాల్‌తో పాటు ఉక్కుగోడ లాంటి స్పెయిన్ డిఫెన్స్ కూడా అర్జెంటీనాకు పెద్ద సవాల్ అని చెప్పొచ్చు. రోడ్రి నేతృత్వంలోని స్పెయిన్, ఈ టోర్నీలో ప్రత్యర్థులకు అతి తక్కువ అవకాశాలు ఇచ్చింది. ఇప్పటివరకు కేవలం ఒకే ఒక్క గోల్ సమర్పించుకుందంటే వారి రక్షణ శ్రేణి ఎంత దుర్భేద్యంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ టోర్నీ ఆరంభం నుంచి స్పెయిన్ జట్టు సమష్టిగా రాణిస్తోంది. మైకెల్ ఒయార్జాబల్ 5 గోల్స్‌తో జట్టు టాప్ స్కోరర్‌గా నిలవగా, కెప్టెన్ రోడ్రి మిడ్‌ఫీల్డ్‌ను తన నియంత్రణలో ఉంచుతున్నాడు. యమాల్ తన వేగంతో ప్రత్యర్థులను ముప్పుతిప్పలు పెడుతున్నాడు. 2010లో చివరిసారి కప్పు గెలిచిన స్పెయిన్, ఈసారి గెలిచి తమ ఖాతాలో రెండో ఫిఫా టైటిల్ వేసుకోవాలని పట్టుదలగా ఉంది. ఈ ఫైనల్ రెండు విభిన్నమైన ఆట శైలుల మధ్య పోరుగా కూడా నిలవనుంది. స్పెయిన్ కోచ్ లూయిస్ డి ఫ్లుయెంటె జట్టు, బంతిని తమ ఆధీనంలో ఉంచుకుంటూ ఆడే 'టికీ-టకా' శైలికి మరిన్ని దాడులు జోడించి ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెడుతోంది. మరోవైపు, కోచ్ లియోనల్ స్కలోని నేతృత్వంలోని అర్జెంటీనా జట్టు, నిరంతర దాడులతో, ప్రత్యర్థి డిఫెన్స్‌ను ఛేదిస్తూ దూకుడుగా ఆడుతోంది. మ్యాచ్ వివరాలు తేదీ మరియు సమయం: భారత కాలమానం ప్రకారం జులై 19 అర్ధరాత్రి 12:30 గంటలకు వేదిక: మెట్‌లైఫ్ స్టేడియం, న్యూయార్క్ రిఫరీ: స్లావ్‌కో విన్‌సిచ్ లైవ్ స్ట్రీమింగ్: జీ5 యాప్ మరియు వెబ్‌సైట్‌లో వివిధ భాషల్లో వీక్షించవచ్చు. యునైటెడ్8 స్పోర్ట్స్ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. రెండు జట్ల వివరాలు: స్పెయిన్ జట్టు: గోల్‌కీపర్లు: ఉనై సైమన్, డేవిడ్ రాయా, జోన్ గార్సియా డిఫెండర్లు: పెడ్రో పోరో, మార్కోస్ లోరెంటె, ఐమెరిక్ లాపోర్టే, పావ్ క్యూబార్సీ, మార్క్ ప్యూబిల్, ఎరిక్ గార్సియా, మార్క్ కుకురెల్లా, అలెగ్జాండ్రో గ్రిమాల్డో మిడ్‌ఫీల్డర్లు: రోడ్రిగో హెర్నాండెజ్, మార్టిన్ జుబిమెండి, పెడ్రి గొంజాలెజ్, ఫాబియన్ రూయిజ్, మైకెల్ మెరినో, పాబ్లో పేజ్ 'గావి', అలెక్స్ బయేనా ఫార్వర్డ్స్: మైకెల్ ఒయార్జాబల్, లామిన్ యమాల్, ఫెర్రాన్ టోర్రెస్, బోర్జా ఇగ్లేసియాస్, డాని ఓల్మో, విక్టర్ మునోజ్, నికో విలియమ్స్, యెరెమీ పిన్ అర్జెంటీనా జట్టు: గోల్‌కీపర్లు: ఎమిలియానో మార్టినెజ్, గెరోనిమో రుల్లీ, జువాన్ ముసో డిఫెండర్లు: నహుయెల్ మోలినా, గొంజానో మాంటియెల్, క్రిస్టియన్ రొమెరో, లియోనార్డో బలేర్డి, నికోలస్ ఒటమెండి, లిసాండ్రో మార్టినెజ్, నికోలస్ ట్యాగ్లియాఫికో, ఫకుండో మదీనా మిడ్‌ఫీల్డర్లు: లియాండ్రో పరేడెస్, అలెక్సిస్ మాక్ అలిస్టర్, రోడ్రిగో డి పాల్, జియోవాని లో సెల్సో, ఎక్సెక్యెల్ పలాసియోస్, ఎంజో ఫెర్నాండెజ్, వాలెంటిన్ బార్కో ఫార్వర్డ్స్: లియోనల్ మెస్సీ, జూలియన్ అల్వారెజ్, లౌటారో మార్టినెజ్, థియాగో అల్మాడా, నికోలస్ పాజ్, నికోలస్ గొంజాలెజ్, గియులియానో సిమియోన్, జోస్ మాన్యువల్ లోపెజ్



# ఈ పోరాటం చాల్లేదు...

## ఆఖరి వన్డేలో టీమిండియా ఓటమి, సిరీస్ ఇంగ్లండ్ కైవసం

మూడో వన్డేలో భారత్‌పై ఇంగ్లండ్ 27 పరుగుల తేడాతో విజయం 2-1 తేడాతో వన్డే సిరీస్‌ను కైవసం చేసుకున్న ఆతిథ్య జట్టు భారీ ఛేదనలో రోహిత్ శర్మ (138) అద్భుత శతకం నాలుగు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించిన శామ్ కరన్ ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో బెన్ డకెట్ (141) భారీ సెంచరీ లార్డ్స్ వేదికగా జరిగిన ఆఖరి వన్డేలో టీమిండియా పోరాడి ఓడింది. భారీ లక్ష్య ఛేదనలో రోహిత్ శర్మ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ అద్భుతంగా రాణించినా విజయం దక్కలేదు. 388 పరుగుల కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్, 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 360 పరుగులు మాత్రమే చేసి 27 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను ఇంగ్లండ్ 2-1 తేడాతో సొంతం చేసుకుంది.భారీ లక్ష్య ఛేదనలో టీమిండియాకు ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ అద్భుతమైన శుభారంభం ఇచ్చారు. ముఖ్యంగా రోహిత్ (110 బంతుల్లో 138; 17 ఫోర్లు, 5 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగి అద్భుత శతకంతో అలరించాడు. అతనికి జతగా గిల్ (84 బంతుల్లో 77) కూడా బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 147 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి గెలుపుపై ఆశలు రేపారు. గిల్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ (60 బంతుల్లో 74) కూడా దూకుడుగా ఆడాడు. రోహిత్‌తో కలిసి రెండో వికెట్‌కు 113 పరుగులు జోడించి స్కోరుబోర్డును నడిపించాడు.అయితే, కీలక సమయంలో రోహిత్.. బెతెల్ బౌలింగ్ లో ఔటవ్వడంతో మ్యాచ్ స్వరూపం మారిపోయింది. మ్యాచ్ ఇక్కడే మలుపు తిరిగింది. ఆ తర్వాత వచ్చిన ఇషాన్ కిషన్ (14), శ్రేయస్ అయ్యర్ (0) స్వల్ప వ్యవధిలో ఔటయ్యారు. ఈ దశలో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ శామ్ కరన్ విజృంభించాడు. కీలకమైన కోహ్లీ వికెట్‌తో పాటు ఇషాన్, శ్రేయస్, అక్షర్ పటేల్‌లను ఔట్ చేసి భారత్‌ను కోలుకోలేని దెబ్బ తీశాడు. దీంతో గెలుపు దిశగా సాగుతున్న భారత్ ఒక్కసారిగా పీకల్లోతు కష్టాల్లో పడింది. కేఎల్ రాహుల్ (12) కూడా నిరాశపరిచాడు. చివర్లో గుర్నూర్ బ్రార్ (18లి), అర్ష్‌దీప్ సింగ్ (15లి) వేగంగా ఆడే ప్రయత్నం చేసినా, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఇంగ్లండ్ బౌలర్లలో శామ్ కరన్ 4 వికెట్లు పడగొట్టాడు. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్, నిర్ణీత 50 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 387 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ బెన్ డకెట్ (141) అద్భుత శతకంతో కదంతొక్కగా, మరో ఓపెనర్ జాకబ్ బెథెల్ (91) తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 192 పరుగుల భారీ భాగస్వామ్యం అందించారు. చివర్లో జో రూట్ (74లి) అజేయంగా నిలవగా, జోస్ బట్లర్ (13 బంతుల్లో 41) ఆకాశమే హద్దుగా చెలరేగి జట్టు స్కోరును 380 పరుగులు దాటించాడు. భారత బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 2 వికెట్లు తీశాడు.

# లార్డ్స్ లో రోహిత్ శర్మ సెంచరీ...

## ఇంగ్లండ్ కు దీటుగా బదులిస్తున్న భారత్

**ఇంగ్లండ్‌తో**
**మూడో వన్డేలో రోహిత్ శర్మ అద్భుత బ్యాటింగ్**
**388 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో దూకుడుగా ఆడుతున్న భారత్**
**లార్డ్స్ మైదానంలో 85 బంతుల్లోనే శతకం పూర్తి చేసుకున్న రోహిత్**
**శుభ్‌మన్ గిల్‌తో కలిసి తొలి వికెట్‌కు 147 పరుగుల భారీ భాగస్వామ్యం**
**అంతకుముందు ఇంగ్లండ్ 3 వికెట్లకు 387 పరుగుల భారీ స్కోరు**




క్రికెట్ మక్కాగా భావించే లార్డ్స్ మైదానంలో భారత ఓపెనర్ రోహిత్ శర్మ అద్భుత శతకంతో కదం తొక్కాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో వన్డేలో 388 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో టీమిండియాకు అండగా నిలిచాడు. తన క్లాసిక్ బ్యాటింగ్‌తో ఇంగ్లండ్ బౌలర్లపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శిస్తూ, కేవలం 85 బంతుల్లోనే 11 ఫోర్లు, 4 సిక్సర్ల సహాయంతో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ శతకంతో భారీ ఛేదనలో భారత్‌ను పటిష్ఠ స్థితిలో నిలబెట్టాడు. వన్డేల్లో రోహిత్ శర్మకు ఇది 34వ శతకం.అంతకుముందు, టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో కేవలం 3 వికెట్ల నష్టానికి 387 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇంగ్లండ్ బ్యాటర్లు బెన్ డకెట్ (141), జాకబ్ బెథెల్ (91) అద్భుత ఇన్నింగ్స్‌లతో చెలరేగారు. తొలి వికెట్‌కు 192 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి భారీ స్కోరుకు బలమైన పునాది వేశారు. చివర్లో జో రూట్ (74 నాటౌట్), కెప్టెన్ జోస్ బట్లర్ (13 బంతుల్లో 41 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్‌లతో స్కోరును 380 పరుగులు దాటించారు. భారత బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ రెండు వికెట్లు తీయగా, మిగతా వారందరూ భారీగా పరుగులు సమర్పించుకున్నారు.అనంతరం 388 పరుగుల ఛేదనకు దిగిన భారత్‌కు ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ అద్భుత ఆరంభాన్ని ఇచ్చారు. తొలి వికెట్‌కు 147 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన గిల్ 84 బంతుల్లో 77 పరుగులు చేసి ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీతో కలిసి రోహిత్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపిస్తున్నాడు.తాజా సమాచారం అందేసరికి భారత్ 30.5 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 202 పరుగులు చేసింది. రోహిత్ శర్మ (102), విరాట్ కోహ్లీ (19) క్రీజులో ఉన్నారు. భారత్ విజయానికి ఇంకా 186 పరుగులు చేయాల్సి ఉండగా, 9 వికెట్లు చేతిలో ఉండటంతో విజయంపై ధీమాతో ఉంది.



# రోడ్డు ప్రమాదంలో అమెరికా బాక్సర్ దుర్మరణం..!

అమెరికా మహిళల బాక్సింగ్‌లో రాణిస్తున్న హన్నా రాప్ దుర్మరణం చెందింది. జూలై 18, శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 26 ఏళ్ల హన్నా కన్నుమూసింది. టెక్సాస్‌లో సైకిల్ తొక్కుతుండగా ఓ కారు ఆమెను బలంగా ఢీకొట్టింది. దాంతో, తీవ్రంగా గాయపడిన హన్నా ప్రాణాలు కోల్పోయింది. బాక్సర్ మృతికి కారణమైన కారు డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.బ్రాజోస్ కౌంటీ షెరిఫ్స్ ఆఫీస్ కథనం ప్రకారం.. ఉదయం 10 గంటల సమయంలో సైక్లింగ్ చేస్తున్న హన్నా రాప్‌ను కారు ఢీకొట్టింది. అతివేగంగా దూసుకొచ్చిన కారు.. ఇద్దరు సైక్లిస్టులను దాటి హన్నా సైకిల్‌ను తాకింది. ప్రమాదం తీవ్రతకు రక్తమోడిన బాక్సర్‌కు వెంటనే ప్రథమ చికిత్స అందించి ఆస్పత్రికి తీసకెళ్లారు. హాస్పిటల్లో చికిత్స పొందుతూ హన్నా ప్రాణాలు విడిచింది. కేసు నమోదు చేశామని, దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# వన్డేల్లో 20వ అర్ధ శతకం బాదేసిన గిల్.. పరుగెడుతున్న స్కోర్‌బోర్డు..!

సిరీస్ ఫలితాన్ని నిర్ణయించే లార్డ్స్ వన్డేలో శుభ్‌మన్ గిల్(52 నాటౌట్ ) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడుతున్నాడు. ఇంగ్లండ్ నిర్దేశించిన 388 పరుగుల ఛేదనలో ఆరంభంలో నెమ్మదిగా ఆడి.. పవర్ ప్లే తర్వాత దూకుడు పెంచిన గిల్ అర్ధ శతకం సాధించాడు. ఆదిల్ రషీద్ ఓవర్లో ఫోర్, డబుల్స్ తీసిన గిల్ 53 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్‌లో రోహిత్ శర్మ 36 రన్స్‌తో క్రీజులో ఉన్నాడు.లార్డ్స్ వన్డేలో భారత ఓపెనర్లు శుభారంభమిచ్చారు. పవర్ ప్లే తర్వాత గేర్ మార్చిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్(52 నాటౌట్) అర్ధ శతకంతో రెచ్చిపోయాడు. ఇంగ్లండ్ పేస్ దళాన్ని కాచుకున్న గిల్.. రషీద్ ఓవర్లో ఫోర్, ఆ వెంటే డబుల్స్‌తో వన్డేల్లో హాఫ్ సెంచరీ అందుకున్నాడు. మరో ఎండ్‌లో రోహిత్ శర్మ(36 నాటౌట్) రెండు సిక్సర్లు బాదినా.. పవర్ ప్లేలో 41 డాట్ బాల్స్ వేశారు ఇంగ్లండ్ బౌలర్లు. 15 ఓవర్లకు స్కోర్ టీమిండియా 89-0. ఇంకా విజయానికి 299 రన్స్ కావాలి



# అవకాశాల కోసం అన్నింటికీ ఒప్పుకోను: కాజల్ ఆసక్తికర వ్యాఖ్యలు



మనసు చెప్పిందే వింటానంటున్న కాజల్ అగర్వాల్ అవకాశాల కోసం అన్నింటికీ యస్ చెప్పనని స్పష్టం తల్లి అయ్యాక కథల ఎంపికలో మరింత జాగ్రత్తగా ఉంటున్నానని వెల్లడి కొడుకు గర్వపడేలా సినిమాలు చేయడమే లక్ష్యమని వ్యాఖ్య సోషల్ మీడియాను 'బ్రెయిన్ పాయిజనింగ్' అని అభివర్ణన చిత్ర పరిశ్రమలో రెండు దశాబ్దాలుగా రాణిస్తున్న ప్రముఖ నటి కాజల్ అగర్వాల్.. కెరీర్, వ్యక్తిగత జీవితం పట్ల తన దృక్పథం ప్రస్తుతం పూర్తిగా మారిందని వెల్లడించారు. మాతృత్వపు మాధుర్యాన్ని ఆస్వాదిస్తున్న తాను, ఇప్పుడు మనసుకు నచ్చని విషయాలకు నిర్మొహమాటంగా 'నో' చెబుతున్నానని స్పష్టం చేశారు. కేవలం అవకాశాల కోసమే ప్రతిదానికి 'యస్' చెప్పాల్సిన అవసరం లేదని ఆమె అభిప్రాయపడ్డారు.నలభై ఏళ్ల వయసులో అడుగుపెట్టి, నాలుగేళ్ల కుమారుడు నీల్‌కు తల్లిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న తరుణంలో తన ఆలోచనా విధానంలో మార్పులు వచ్చాయని కాజల్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. "ప్రస్తుతం ఏదైనా కథ వింటున్నప్పుడు ఒక తల్లిగా ఆలోచిస్తున్నాను. భవిష్యత్తులో నా కుమారుడు 'ఇది మా అమ్మ సినిమా' అని గర్వంగా చెప్పుకునేలా ఉండాలని కోరుకుంటున్నాను" అని ఆమె తెలిపారు. కెరీర్ తొలినాళ్లలో శరీరాకృతి, పాత్రల విషయంలో ఒత్తిళ్లకు తలొగ్గినప్పటికీ, ఇప్పుడు అలాంటి వాటికి ఆస్కారం ఇవ్వనని స్పష్టం చేశారు.ప్రస్తుతం తాను నటిస్తున్న బాలీవుడ్ చిత్రం 'ది ఇండియన్ స్టోరీ'లో న్యాయవాది అర్చన పాత్రను పోషిస్తున్నట్లు కాజల్ వివరించారు. తన శారీరక, మానసిక దృఢత్వానికి నిత్యం చేసే యోగా, వారానికి రెండుసార్లు చేసే వెయిట్ ట్రైనింగ్ మరియు శాకాహారమే ప్రధాన కారణమని ఆమె పేర్కొన్నారు. ఆరోగ్యమే అత్యంత ముఖ్యమని, మిగతావన్నీ ఆ తర్వాతేనని ఆమె హితవు పలికారు.సోషల్ మీడియాను 'బ్రెయిన్ పాయిజనింగ్' (మెదడుకు విషం) తో పోల్చిన కాజల్.. మానసిక ప్రశాంతత కోసం దానికి సాధ్యమైనంత దూరంగా ఉండటమే శ్రేయస్కరమని సూచించారు. నటి దీపికా పదుకొణె ప్రతిపాదించిన ఎనిమిది గంటల పని విధానానికి తాను మద్దతు తెలుపుతున్నానని, తన ఒప్పంద పత్రాల్లోనూ ఇటువంటి నిబంధనలను చేర్చుతానని వెల్లడించారు. అంతేకాకుండా, ఆదివారాలను పూర్తిగా తన కుటుంబానికే కేటాయిస్తానని ఆమె స్పష్టం చేశారు.



# ఉన్మాదం'...

## మలయాళం నుంచి వెన్నులో వణుకు పుట్టించే హారర్ మూవీ!

**మలయాళం నుంచి రాబోతున్న ఇన్వెస్టిగేటివ్ హారర్ థ్రిల్లర్ 'ఉన్మాదం'**
**కుంచాకో బోబన్ హీరోగా నటించిన ఈ చిత్ర ట్రైలర్ విడుదల**
**ఆరేళ్ల నాటి ఓ పాత కేసును తిరగదోడే పోలీస్ ఆఫీసర్ కథ**
**హారర్, క్రైమ్ థ్రిల్లర్ అంశాలతో ఉత్కంఠ రేపుతున్న ట్రైలర్**
**జూలై 31న సినిమా థియేటర్లలోకి!**




మలయాళ చిత్ర పరిశ్రమ నుంచి మరో అద్భుతమైన ఇన్వెస్టిగేటివ్ హారర్ థ్రిల్లర్ రాబోతోంది. విభిన్నమైన కథలతో ఆకట్టుకునే మాలీవుడ్ నుంచి వస్తున్న ఈ సినిమా పేరు 'ఉన్మాదం'. ప్రముఖ నటుడు కుంచాకో బోబన్, లిజోమోల్ జోస్ ప్రధాన పాత్రలలో నటించిన ఈ చిత్రానికి కిరణ్ దాస్ దర్శకత్వం వహించారు. తాజాగా విడుదలైన ఈ చిత్ర అధికారిక ట్రైలర్, ప్రేక్షకులలో విపరీతమైన ఆసక్తిని రేకెత్తిస్తోంది. ముఖ్యంగా హారర్, థ్రిల్లర్ ప్రియులను ఇది విపరీతంగా ఆకట్టుకుంటోంది.ట్రైలర్ ప్రకారం, కథ చాలా ఉత్కంఠభరితంగా సాగనుంది. కొంగడ్ పోలీస్ స్టేషన్‌లోని 'కేస్ నంబర్ 174' గురించి హీరో (కుంచాకో బోబన్) తన పై అధికారిని అడగడంతో ట్రైలర్ మొదలవుతుంది. ఆ ఫైల్‌ను ముట్టుకోవడానికి కూడా స్టేషన్‌లోని ప్రతి ఒక్కరూ భయపడుతున్నారని హీరో చెప్పడం కథలోని మిస్టరీని పరిచయం చేస్తుంది. "పాతిపెట్టిన ప్రతి నిజానికి, తన గొంతును కనుగొనే మార్గం ఉంటుంది" అనే క్యాప్షన్‌తో మేకర్స్ ట్రైలర్‌ను పంచుకున్నారు.ఆరేళ్ల క్రితం జరిగిన ఈ కేసులో పోలీసులు సాధారణంగా అడిగే 'ఎవరు, ఎప్పుడు, ఎక్కడ, ఎలా, ఎందుకు' అనే ప్రశ్నలకు లభించిన సమాధానాలలో ఏదీ అనుమానం కలిగించకపోవడమే ఈ కేసులోని అసలు చిక్కుముడి అని పై అధికారి వివరిస్తారు. ఈ కేసును మళ్లీ తిరగదోడటం ప్రమాదకరమని, ప్రయత్నించిన వారంతా ఇబ్బందుల్లో పడ్డారని హీరోయిన్ (లిజోమోల్ జోస్) హీరోను హెచ్చరిస్తుంది. అయినా కూడా హీరో ఆ ఫైల్‌ను ఓపెన్ చేస్తాడు. ఈ విషయం పై అధికారులకు తెలిస్తే ఉద్యోగం కూడా పోయే ప్రమాదం ఉంటుంది.ఈ కేసులో దెయ్యాలు, ఆత్మలు ఉన్నాయని కింది స్థాయి పోలీసులు బలంగా నమ్ముతుంటే, పై అధికారులు మాత్రం మూఢనమ్మకాలుగా కొట్టిపారేస్తుంటారు. ట్రైలర్‌లో ఓ పంచమి రాత్రి జరిగే భయానక సంఘటనలు, వెంట్రుకవాసిలో చావు నుంచి హీరో తప్పించుకోవడం వంటి థ్రిల్లింగ్ సన్నివేశాలు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి.మొత్తం మీద 'ఉన్మాదం' ట్రైలర్ ఒక పక్క ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్‌గా, మరోపక్క వెన్నులో వణుకు పుట్టించే హారర్ డ్రామాగా సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేస్తోంది. పనోరమా స్టూడియోస్ బ్యానర్‌పై కుమార్ మంగత్ పాఠక్, అభిషేక్ పాఠక్ నిర్మించిన ఈ చిత్రానికి ముజీబ్ మజీద్ సంగీతం అందించారు. ఈ సినిమా జూలై 31న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# నాకు ఎవరి అనుమతి అక్కర్లేదు... ఇక నా జీవితం నాదే: అనుపమ పరమేశ్వరన్

ఇకపై ఎలాంటి అనుమతులు, భయాలు ఉండవంటూ అనుపమ సంచలన పోస్ట్ ప్రశాంతత తనను వెతుక్కుంటూ వచ్చిందని ఇన్‌స్టాగ్రామ్‌లో వెల్లడి ఇన్నాళ్లు తనకు అండగా నిలిచిన అభిమానులకు ధన్యవాదాలు శర్వానంద్‌తో కలిసి నటిస్తున్న 'భోగి'

సినిమాలో కనిపించనున్న అనుపమ ఈ చిత్రంలో కందుల సులోచన రాణి అనే పల్లెటూరి యువతి పాత్రలో నటన ప్రముఖ నటి అనుపమ పరమేశ్వరన్ సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన, భావోద్వేగ పోస్ట్

చేశారు. తనకు శాంతి దొరికిందని, ఇకపై ఎలాంటి అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదని, భయపడాల్సిన పనిలేదని స్పష్టం చేశారు. "నా గొంతుకను నేనే ఎంచుకుంటా" అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె రాస్తూ, "కొన్నిసార్లు శాంతిని కనుగొనడానికి కొన్నింటిని వదిలేయాల్సి ఉంటుంది. ఈ రోజు నాకు ఆ శాంతి దొరికింది. ఈ రోజు నుంచి నా గొంతుకను, నా జీవితాన్ని నేనే ఎంచుకుంటాను. ఇకపై అనుమతులు లేవు, భయాలు లేవు. నన్ను నేను వెతుక్కుంటూ నా జీవితాన్ని ప్రేమిస్తున్నాను'' అని పేర్కొన్నారు. చాలా కాలంగా చెప్పాలనుకున్న విషయాన్ని ఇప్పుడు చెబుతున్నానని, ఇంతకాలం దాన్ని చెప్పేందుకు తనను అనుమతించలేదని ఆమె అన్నారు. అభిమానులందరికీ "ఐ లవ్యూ" చెప్పారు. తనపై నమ్మకం ఉంచి, అండగా నిలిచిన అభిమానులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ప్రతి సందేశం, ప్రతి ప్రార్థన తనకు అవసరమైన సమయంలో చేరాయని పేర్కొన్నారు. తనను తిరిగి తన దగ్గరకు చేర్చినందుకు యూనివర్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. స్వేచ్ఛను, తనను తాను ఎంచుకోవడాన్ని సంపూర్ణంగా స్వీకరిస్తున్నట్లు అనుపమ తన పోస్ట్‌ను ముగించారు. ఇక అనుపమ కెరీర్ విషయానికొస్తే, ప్రస్తుతం ఆమె శర్వానంద్ హీరోగా, సంపత్ నంది దర్శకత్వంలో వస్తున్న యాక్షన్ డ్రామా 'భోగి'లో నటిస్తున్నారు. ఈ చిత్రంలో ఆమె కందుల సులోచన రాణి అనే పాత్రలో కనిపించనున్నారు. సులోచన పల్లెటూరి యువతిగా, ప్రకృతితో మమేకమయ్యే బలమైన పాత్రలో కనిపిస్తారని తెలుస్తోంది. ఈ సినిమాలో శర్వానంద్ 'గంగ' అనే పాత్రలో నటిస్తున్నట్లు గతంలోనే మేకర్స్ ప్రకటించారు



# రామాయణం సినిమా కాదు.. భారత్‌ను ప్రపంచానికి పరిచయం చేసే ప్రయాణం: రకుల్

'రామాయణం'పై రకుల్ భావోద్వేగ పోస్ట్ శూర్పణఖ పాత్రలో రకుల్ రాముడిగా రణ్‌బీర్, సీతగా సాయి పల్లవి రావణుడిగా యశ్ రెండు భాగాలుగా విడుదల ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న 'రామాయణం' చిత్రంలో భాగం కావడం తనకు గర్వకారణమని హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ పేర్కొంది. ఇది కేవలం ఓ సినిమా కాదని, భారత చరిత్ర, సంస్కృతి, వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసే గొప్ప ప్రయాణమని చెప్పింది. ఈ చిత్రంతో ప్రేక్షకులు ఓ అద్భుతమైన ప్రపంచంలోకి అడుగుపెట్టబోతున్నారని తెలిపింది. ఢిల్లీలో ఇటీవల జరిగిన 'రామాయణం' ట్రైలర్ లాంచ్ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలను రకుల్ ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంది. ఈ సందర్భంగా తన ఆనందాన్ని అభిమానులతో పంచుకుంటూ.. ఇంత భారీ స్థాయి చిత్రంలో భాగం కావడం జీవితాంతం గుర్తుండిపోయే అనుభూతిగా అభివర్ణించింది. భారత్‌కు ప్రపంచ వేదికపై ప్రాతినిధ్యం వహిస్తున్న భావన మాటల్లో చెప్పలేనిదని తన పోస్టులో పేర్కొంది. నితేశ్ తివారీ తెరకెక్కిస్తున్న ఈ పౌరాణిక చిత్రంలో రకుల్ ప్రీత్ సింగ్ శూర్పణఖ పాత్రలో కనిపించనుంది. రావణాసురుడి సోదరిగా కథలో కీలక పాత్ర పోషించనున్న ఆమె లుక్‌పై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్ నటిస్తున్నారు. రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ చిత్రంలో తొలి భాగాన్ని 2026 దీపావళికి విడుదల చేయనున్నారు. రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. భారీ బడ్జెట్‌తో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613